RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 95 పేజీలు: 08 శుక్రవారం19సెప్టెంబర్2025



## ఆత్మగౌరవం పోయాక

# పదవులు ఎందుకు

ప్రజా గొంతుక డెస్క్ మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆత్మగౌరవం కోల్పోయాక ఏ పదవి వచ్చినా గడ్డిపోచతో సమానమన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పదవులను గడ్డిపోచల్లాగా విసిరేశామని గుర్తు చేశారు ఈటల.సాధారణంగా 20 ఏళ్లలో 4 సార్లు ఎమ్మెల్యే అవుతారన్నారు. కానీ తాను 7 సార్లు ఎమ్మెల్యే అయ్యానన్నారు. ఆత్మగౌరవం కోసం రాజీనామాల మీద రాజీనామాలు చేశామన్నారు



## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భారీ

# భద్రతా ఏర్పాట్లు

ప్రజా గొంతుక డెస్క్ తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వచ్చే నెల సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు ఘనంగా జరగనున్నారు. ఈ విశిష్ట ఉత్సవాల సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్, ప్రభుత్వ యంత్రాంగం భక్తుల సౌకర్యం, భద్రత కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.తిరుపతి నగరంలో భక్తుల పరిరక్షణకు ప్రత్యేకంగా కేంద్రీకృతమైన భద్రతా దళాలను మోహరించడం జరిగింది. మొత్తం 4,000 మంది పోలీస్ సిబ్బందిని ఉత్సవాల కోసం మోహరించడం జరుగుతున్నట్లు ఎస్పీ తెలిపారు. వీరిలో 3,000 మంది తిరుమల కొండ పై విధుల్లో ఉండగా, మిగిలిన 1,000 మంది తిరుపతి నగరంలోని ముఖ్య ప్రాంతాల్లో భద్రతను పర్యవేక్షిస్తారు.

# ఒకే పోర్టల్‌లో స్కాలర్‌షిప్‌లు

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్‌లను ఒకే దగ్గర దరఖాస్తు చేసుకోవడానికి కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ నిర్ణయిం తీసుకుంది.ఇదివరకు ఉన్న ఎన్ఎస్‌పీ (నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్)ను అందుకు అనుకూలంగా మార్పు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కాకుండా వివిధ ప్రభుత్వ రంగ సంస్థల స్కాలర్‌షిప్‌ల కోసం ఇదే పోర్టల్‌లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది.

सत्यमेव जयते

nsp national scholarship portal




# క్రెడిట్ కార్డుతో అద్దె చెల్లింపులు రద్దు

ప్రజా గొంతుక డెస్క్ క్రెడిట్ కార్డుతో అద్దె చెల్లింపుల సౌలభ్యాన్నిన రద్దు చేస్తోన్నట్లు ఫిన్‌టెక్ సంస్థలు ఫోన్‌పే, పేటీయం, క్రెడ్ వెల్లడించాయి.నగదు కొరత ఉన్న సందర్భాల్లో దీనిని ఉపయోగించుకొని క్రెడిట్ కార్డు ద్వారా మరో అకౌంట్‌కు సొమ్ము బదిలీ చేసి.. అక్కడి నుంచి నగదు పొంది తమ అవసరాలు తీర్చుకుంటున్నారనేది ఆర్‌బిఐ గుర్తించింది.

# బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా..

## కేటీఆర్‌కి పొంగులేటి సవాల్!

ప్రజా గొంతుక డెస్క్ ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా.. త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కేటీఆర్ ఆలోచించాలని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా అంటూ కేటీఆర్‌కి పొంగులేటి సవాల్ విసిరారు. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు వచ్చాయో.. స్థానిక ఎన్నికల్లో కూడా అంతే సీట్లు వస్తాయని పొంగులేటి వ్యాఖ్యానించారు.





## ఆరోగ్యశ్రీ నిధులు ప్రభుత్వ ఆసుపత్రులకే ఇవ్వాలి:



ప్రజా గొంతుక డెస్క్ నిమ్స్ హాస్పిటల్ మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లా కేంద్రాల్లోని హాస్పిటల్స్ ని బలోపేతం చేయాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం19సెప్టెంబర్ 2025

# యూరియా దొరకక అలమటిస్తున్నరైతులు



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో యూరియా కోసం రైతుల ఆవేదన కొనసాగుతోంది. గత మూడు నాలుగు రోజులుగా ఉదయం 7 గంటలకు క్యూలో నిలబడినా, సాయంత్రం 5 గంటల వరకు కూడా ఒక్క బస్తా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రైతులు చెబుతూ పంటలకు అవసరమైన యూరియా లభించకపోతే పంటలు ఎండిపోతాయి. అప్పులు తీర్చుకోలేని స్థితికి చేరుకుంటాం. మా కష్టాలు రాష్ట్ర ప్రభుత్వానికి కనబడటం లేదా? అని ప్రశ్నిస్తున్నారు.ఉదయం ఇంటి నుండి టిఫిన్ బాక్సులు తెచ్చుకొని మండల కేంద్రంలోని కాంప్లెక్స్ ముందు రోడ్డుమీద కూర్చుని అన్నం తినాల్సిన పరిస్థితి రైతులపై వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రైతులు, వృద్ధులు, చిన్నారులతో కలిసి గంటల తరబడి క్యూలో నిలబడటమే గాక, చివరికి ఖాళీ చేతులతోనే వెళ్ళిపోతున్నామని రైతులు మండిపడ్డారు.చుట్టుపక్కల గ్రామాలైన నారాయణగిరి, ముప్పారం, కేవశనగర్, బంజరపల్లి, ఎలుకుర్తి నుండి వందలాది మంది రైతులు యూరియా కోసం ప్రతిరోజూ ధర్మసాగర్ మండల కేంద్రానికి వస్తున్నారు. అయినా సరఫరా తక్కువగా ఉండడంతో రైతులందరికీ బస్తాలు అందడం లేదు.రైతులు డిమాండ్ చేస్తూ తక్షణమే సరిపడా యూరియా నిల్వలను మండలానికి తరలించి రైతులకు అందజేయాలి. లేకపోతే మా పంటలన్నీ నాశనం అవుతాయి అని ప్రభుత్వాన్ని కోరారు....

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నవీన్ కుమార్

బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామం ఏనుగుచెరువు తండాకు .. చెందిన మోతి స్వర్గస్తులయ్యారు..కీ,,, శే,, భర్త టీక్య నాయక్, మోతి బుధవారం మరణించిన విషయం తెలుసుకున్న వెంటనే అక్కడికి చేరుకున్న బూరుగుల నవీన్ కుమార్ కుటుంబ అవసరాల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో రఘునాయక్, కృపానందం, యేసురత్నం, పెద్దల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్ అందజేయడం జరిగింది





## పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన ఎమ్మెల్యే .

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:18నల్గొండజిల్లానాగార్జునసాగర్నియోజకవర్గంలోని,అనుమల గ్రామంలో కుందూరు భరత్ రెడ్డి అనారోగ్యంతో స్వర్గస్తులైనారు వారి యొక్క పార్థివ దేహానికి పూలమాలలు వేసి,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని కోరుకుంటూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జాయ్ రెడ్డి ,మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజా గొంతుక వర్ధన్నపేట వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మల్లెపాక ఉప్పలయ్య (52) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు పత్రి భాను ప్రసాద్ వారి కుటుంబాన్ని పరామర్శించి,వారికి 3000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వర ఆలయ ఛైర్మన్ మైదం బుచ్చిమల్లు ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లేపాక సమ్మయ్య యూత్ కాంగ్రెస్ సభ్యులు మైదం రంజిత్ దుపెల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## అమ్రాది జగదీష్ ఆపద్బాంధవుడు



ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్ 18//సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు అమ్రాది జగదీష్ గ్రామంలోని చాకలి వాడ,కుమ్మరి వాడలో బోరు మోటర్ పనిచేయక పోవడం తో సొంత డబ్బులతో బోరు మోటర్ ఇప్పించడం జరిగింది. ఈ విధంగా గత ఆరునెలల నుండి గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా అన్నా అంటే నేనున్నా అని ముందుకు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.గ్రామంలోనే కాకుండా చుట్టు పక్క గ్రామం మల్కాపూర్ లో నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి రెండు టన్నుల స్టీల్ ఇప్పించడం జరిగింది.ఇలా మొన్న టికీ మొన్న జరిగిన వినాయక నవరాత్రుల సందర్భంగా ఆయా యువజన సంఘాల కు తనకు తోచిన సహాయ సహకారాలు అందించారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అమ్రాది జగదీష్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరెన్నో ఉన్నాయి.గ్రామంలోని సమస్యలు తన దృష్టికి వచ్చిన తడవుగా స్పందిస్తూ గ్రామానికి ఆపద్భాందవుడయ్యాడు.గ్రామంలో జగదీష్ చేసే కార్యక్రమాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

ఏఐటీయూసీ. డిప్యూటీ జనరల్ సెక్రెటరీ. ముస్కే సమ్మయ్య



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల జిల్లా సింగరేణి సమాచారం గురువారం కాసిపేట 2 వ గని లో ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన.గేట్ మీటింగ్ నిర్వహించారు.ముఖ్య అతిథులుగా యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య హాజరై.మాట్లాడుతూ 18వ తేదీ శుక్రవారం నాడు సాయంత్రం 4:00 గంటలకు మందమర్రి జిఎం ఆఫీస్ ధర్నా కార్యక్రమంలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థలో వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించి వచ్చిన లాభాల నుండి 35 శాతం లాబాల వాటాను వెంటనే కార్మికులకు చెల్లించాలని, సొంత ఇంటి పతాకం, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ కార్మికులకు చెల్లించాలని, మైనింగ్ స్టాఫ్ మరియు ట్రేడ్ మేన్స్ సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ , కార్మికుల మారు పేర్ల సమస్య, డిస్మిస్ కార్మికులకు సమస్యలు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ సి అండ్ డి డైరెక్టర్ల స్థాయి స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం ఒప్పుకున్న అనేకమైన పెండింగ్ సమస్యలను అగ్రిమెంట్లు చేయకుండా, సర్క్యులర్లు ఇవ్వకుండా కాలయాపన చేయడం వల్లే స్ట్రక్చర్ మీటింగ్ లను బై. కట్ చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు రావాల్సిన సుమారు 43 వేల కోట్ల రూపాయల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్త బొగ్గు బావులు తెప్పిచ్చి సంస్థ ఎదుగుదలకు మరియు కార్మికుల సంక్షేమంపై యాజమాన్యం దృష్టి పెట్టాలన్నారు. స్ట్రక్చర్ స్థాయి సమావేశంలో యాజమాన్యం ఒప్పుకున్నా సమస్యలన్నిటిపై వెంటనే సర్కులర్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న రోజులలో అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ బ్రాంచ్ ఇన్చార్జి సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య పిట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండపల్లి నరసయ్య అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బొద్దుల వెంకటేష్ వర్క్ మేన్ ఇన్స్పెక్టర్ కృష్ణ చారి కమిటీ సభ్యులు దేవులపల్లి శ్రీనివాస్, రాజకోమారయ్య,నీలయ్య అంజద్ ఖాన్ అరుణ్, నర్సిరెడ్డి రత్నం నవీన్, లింగమూర్తి, వేణుగోపాల్, సాగర్కార్మికుల పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించండి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 18: మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని దొంతి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. దొంతి గ్రామంలో గాంధీ విగ్రహం నుండి వేణుగోపాల స్వామి నగర్ ఎస్సీ కాలనీ వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డును వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే ను కోరడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూములు ఇండ్లలో నెలకొన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని, గ్రామ రెవెన్యూ శివారులోని సర్వేనెంబర్ 91లో రైతుల సౌకర్యార్థం విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలని, గ్రామంలో ప్రభుత్వం తరపున నూతనంగా నిర్మించిన గృహాలను అతి తొందర్లోనే లబ్ధిదారులకు అందజేయాలని కోరడం జరిగింది. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి లాయక్,మాజీ ఎంపీపీ లక్ష్మి కుమార్, మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు యూరియా కోసం రూ.2 కోట్లు ఇచ్చినఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:18నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంచిమనసు చాటుకున్నారు.తన నియోజకవర్గంలోని లక్షమంది రైతులకు ఒక బస్తా చొప్పున యూరియానుఉచితంగా అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డి కివిజ్ఞప్తి చేశారు.ఈ మేరకు రూ.2 కోట్ల చెక్కునుముఖ్యమంత్రికి అందజేశారు. ఇటీవల తనకుమారుడి వివాహం జరిగిందని, రిసెప్షన్ రద్దుచేసుకొని ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు చేయాలనినిర్ణయించుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.



## త్రిపురారం మండల నూతన కమిటీ ఎన్నిక సమావేశం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:18తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్త్రిపురారం మండల నూతన కమిటీ ఎన్నిక సమావేశం డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్యఈ సమావేశం లో త్రిపురారం మండల రియల్టర్స్ సభ్యులు పాల్గొనడం జరిగింది. సమావేశంలో తాళ్లపల్లి నర్సయ్య మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో భాగంగా మొదటగా త్రిపురారం మండలం 22- 9 -20 25 నాడు నూతన మండల బాడిని ఎన్నుకోవడం జరుగుతుంది. ప్రతి ఒక్క మీడియేటర్స్ మిత్రులు తప్పకుండా పాల్గొనగలరు.ఈ కార్యక్రమం లో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంపల్లి చిరంజీవి డివిజన్ ప్రధాన కార్యదర్శి పసుపులేటి శ్రీనివాస్ రావు డివిజన్ ఉపాధ్యక్షులు నీలం అంజి బాబు డివిజన్ కమిటీ సభ్యులు యం డి ముజీబ్ త్రిపురారం కమిటీ సభ్యులు మేదరి సైదులు దోరేపల్లి రాములు దోరేపల్లి కొండలు కందిమల్ల శ్రీనివాస్ రెడ్డి మద్దెల శ్రీనివాస్ మడుపు అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## కేంద్ర మంత్రి రాజనాథ్ సింగ్ తో చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18 ( ప్రజా గొంతుక )భారతీయ జనతా పార్టీ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమం లో పాల్గొని తదుపరి భారత్ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన%శీ% పురస్కరించుకొని బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో పాల్గొని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.




## జీడిమెట్ల డివిజన్ లో స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి అయోధ్య నగర్ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ లో స్వచ్ఛ భారత్ అభియాన్ నియోజకవర్గ కో-కన్వీనర్ వేముల రమేష్, 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమంలో నార్లకాంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, అంజయ్య,వీరేశం,సతీష్ గౌడ్,పాపయ్య దొర,శ్రవణ్ బోస్,సోనీ,వెంకట్,క్రాంతి,శ్రీకాంత్, మహేష్,శ్రవణ్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాలను సందర్శించిన భరత్ సింహా రెడ్డి



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ పేస్-2, పేస్-3 లో నిన్న కురిసిన భారీ వర్షానికి వర్షపు నీళ్లు ఇళ్లల్లోకి చేరాయని కాలనీ వాసులు తెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యల యొక్క వివరాలను కాలనీ వాసులను అడిగి తెలుసుకొని వెంటనే తగిన సహాయక చర్యలు తీసుకోని పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాలనీ సంబంధిత జి హెచ్ ఎమ్ సీ అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో మల్లేశ్వర్ రావు,నరేందర్‌రెడ్డి,నార్లకంటిప్రతాప్,కొమరయ్య,రవీందర్,సురేందర్,అశోక్,పద్మనాభం,వీరయ్య,యశోద,శ్రవణ్ బోస్,మహేష్,శ్రవణ్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ముందు కళ్ళకు గంతలతో నిరసన



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణంలో గురువారం ఐబి. అంబేద్కర్ విగ్రహం దగ్గర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంచార కులాల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేసినారు అనంతరం మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సంచార జాతుల డిమాండ్లు పరిష్కరించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికిని ఈ రెండు ప్రభుత్వాలు ఏ ఒక్క డిమాండ్లను పరిష్కరించిన పాపాన పోలేదు దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న సంచార కులాల స్థితిగతులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో కనీసం స్థానం లేకపోవడం బాధాకరం ఇప్పటికైనా ఈ రెండు ప్రభుత్వాలు మా డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ సీనియర్ నాయకులు కర్రె లచ్చన్న, చెలిమెల అంజన్న, శాఖ పూరి భీమ్సేన్, అశోక్ వేముల, కీర్తి బిక్షపతి, నేన్నెల నరసయ్య, అంకం సతీష్, చంద్రగిరి చంద్రమౌళి, సురేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షల వ్యయం తో నూతన భూగర్బ డ్రైనేజీ పనులు



ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్,"బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ జామా మస్జీద్ వద్ద గత పది సంవత్సరాల నుండి ఎదుర్కుంటున్న సమస్య శాశ్వత పరిష్కారం కానుంది,సుప్రీమ్ టైలర్స్ నుండి జమ మస్జీద్ ముందుగా స్ట్రీట్ నెంబర్ 6 లోని నూతన బాక్స్ డ్రైన్ వరకు 10లక్షల వ్యయం తో నూతన భూగర్బ డ్రైనేజీ పనులు అతిత్వరలో ప్రారంభం కానునట్లు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలియజేసారు.ఎన్నో సంవత్సరాల నుండి ఎదుర్కుంటున్న సమస్య కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిష్కారం అవ్వడంతో స్థానికులు వర్షం వ్యక్తం చేసి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి ,తెలంగాణ సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.ఎస్.ఎన్ చౌదరి ,ఎం డి.మన్నన్ , ఎం డి.పాషా ,.రషీద్ ,యాదగిరి ,శ్రీశైలం ,వెంకటేష్ గౌడ్, ఎండి.నదీమ్ తదితర స్థానికులు పాల్గొన్నారు.




## సీసీరోడ్డు శంకుస్థాపనలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ సింహపురి కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్, ఎన్. ఎమ్, సి జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, వీరబాబు, ఆది రెడ్డి, నారాయణరెడ్డి, వాసు, ఆంజనేయ వర్మ, శ్రీనివాస్, రఫాత్, ప్రశాంత్ రెడ్డి, సందీప్, మహేష్, కాలనీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, బాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసరావు, రామ్‌కుమార్, సత్యనారాయణ రావు, శ్రీనివాస్, అఖిల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం సెప్టెంబర్ 18 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ :ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు కలెక్టర్ పై బిఆర్ఎస్ నేత నరసింహమూర్తి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. వెంకటాపురం ప్రభుత్వ అతిథి గృహంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ గిరిజన రైతులకు పంట నష్ట పరిహారం ఇప్పించి న్యాయం చేసిన జిల్లా కలెక్టర్ ను విమర్శించే స్థాయి నరసింహ మూర్తికి లేదన్నారు. సింజెంటా కంపెనీ మొక్కజొన్న నకిలీ విత్తనాలతో 900 మంది రైతులను నష్టపరిచి, కంపెనీ నుండి వచ్చే కోట్ల రూపాయల పరిహారాన్ని స్వాహా చేయడానికి రైతాంగం మర్చిపోలేదన్నారు. నకిలీ విత్తనాల వల్ల ముగ్గురు రైతులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే కలెక్టర్పై చర్యలు తీసుకుంటానని నరసింహమూర్తి చేసిన వ్యాఖ్యలను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించా రు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ చిడెం మోహన్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, జిల్లా నేతలు మన్య సునీల్, బాలసాని వేణు, మద్దు కూరి ప్రసాద్, జల్లి గంపల కళాధర్, చిట్టెం సాయి, వాజేడు విక్రమ్, సీతాదేవి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డీఓ కు వినతి పత్రం అందజేసిన జిఎంపి సంఘం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్గొర్రెల మేకలు పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవో గారికి సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ మండల కార్యదర్శి కొండే శ్రీశైలం మాట్లాడుతూ గొర్రెల నట్టల నివారణ మందులు గత రెండున్నర సంవత్సరాలుగా ఇవ్వడం లేదు దీంతో జీవాల పెంపకం దారులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు ప్రతి సంవత్సరం ఇవ్వవలసిన నటల మందులు సంవత్సరాలు గడుస్తున్న ఇవ్వకపోవడంతో పెంపకం దారులు ప్రైవేటు మెడికల్ షాపులను ఆశ్రయించి వేలాది రూపాయలతొ మందులను కొలుగోలు చేసి తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గొర్రెలకు నట్టల నివారణ మందులు అందించాలని కోరారు అదేవిధంగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని చౌటుప్పల రెవిన్యూ డివిజన్ కేంద్రంలో పశు సమర్థక శాఖ ఏడి కార్యాలయాన్ని ప్రారంభించాలని గొర్రెలకు ప్రభుత్వం ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్ల మేకల పెంపకం దానికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో గొర్ల మేకల బ్రహ్మకుందారుల సంఘం మండల అధ్యక్షులు భీమనగొని బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు జెనిగల యాదయ్య ఐలయ్య మండల సహాయ కార్యదర్శి గజ్జి పాండు అడిగే బీరప్ప జంగయ్య వెంకటేష్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## 70 లక్షలసీసీ రోడ్డు పనులకు పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలో మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్సీ బస్తి, ఓల్డ్ మల్లాపూర్, ఎస్వీ నగర్ కాలనీల్లో 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి ,కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి సిసి రోడ్లు పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి ఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ జెండా ఆవిష్కరించిన, సెక్రెటరీ : యాకూబ్ పాషా:




సత్తుపల్లి సెప్టెంబర్ 17, ప్రజా గొంతుక న్యూస్: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా, సిద్దారం గ్రామం లో, పంచాయతీ సెక్రెటరీ, యాకుబ్ పాషా జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు, తెలియజేశారు. ఈ సందర్భంగా, సెక్రటరీ. యాకూబ్ పాషా మాట్లాడుతూ,తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని, తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న ఆవిష్కృతమైందని రాచరిక పాలన అంతమై దొరల దాష్టికం అంతమైన సందర్భం భారత వనిలో విలీనంతో మొదలైన, ప్రజాస్వామిక ప్రస్థానం నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సామాన్యులే సాయుధులై తిరగబడ్డ రోజు, నిజాం పాలనకు చరమగీతం పాడిన రోజు, రజాకార్ల మూకలను అణిచివేసిన తెలంగాణ సాధించిన రోజు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మట్టా చెన్నారావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, గొల్లమూడి మధుబాబు గోలమూడి కృష్ణయ్య, నల్లంటి రాంబాబు, నక్క ఆదినారాయణ. తాళ్ల రాజేంద్ర. ఫీల్డ్ అసిస్టెంట్ మంగా.వెంపటి సతీష్. మాధవరావు రమణ, దస్తగిరి సాదు కృష్ణమ్మ, సింగపూగు, స్వరూప. సాదు అపరంజం. సాదు రజిని గద్దల నాగమణి. స్కూల్. ప్రధానోపాధ్యాయులు, టీచర్స్, పాఠశాల పిల్లలు గ్రామ పంచాయతీ సిబ్బంది.గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 19 సెప్టెంబర్ 2025



# ఘనంగా హిందీ దినోత్సవం

ప్రజాగొంతుక న్యూస్/మల్కాజిగిరి:ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు దేశభక్తి గీతాలు,కవిత,ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది.పాల్గొన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ, బహుమతులు అందజేశారు.అదేవిధంగా గత సంవత్సరంలో కూడా వార్షిక పరీక్షలలో 99 మార్కులు సాధించినటువంటి 35 మంది విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ఇవ్వటం జరిగింది.వార్షిక పరీక్షలలో కళాశాలలలో అత్యధిక మార్కులు సాధించినటువంటి నిత్యసత్యనాయుడు, బిందు,మాధవి రత్నం లకు విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి మాట్లాడుతూ హిందీ భాష యొక్క గొప్పతనాన్ని కొనియాడారు.హిందీ భాష నేర్చుకోవడంలో ఉన్న తృప్తి ఏ భాషలో ఉండదని భాష సరళంగా మధురంగా తొందరగా అర్థం అయ్యేవిధంగా ఉంటుందన్నారు.మాతృభాష తెలుగును మరువకుండా,దేశ భాష హిందీని నేర్చుకోవాలని తెలియజేశారు.హిందీ అధ్యాపకులు డాక్టర్.గోపి మాట్లాడుతూ దేశ సమైక్యతను చాటేది హిందీ భాషేనని దేశ విదేశాలలో కూడా హిందీని నేర్చుకుంటున్నారని ప్రపంచంలోనే మూడవ స్థానంలో హిందీ మాట్లాడే వాళ్ళు ఉన్నారని వివిధ విశ్వవిద్యాలయంలో కూడా హిందీ భాషను నేర్చుకుంటున్నారని మరియు రాష్ట్ర అంతర్రాష్ట్రీయ రంగాలలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని హిందీ భాష నేర్చుకోవటం వల్ల సమా సమాజంలో గౌరవంగా బ్రతకగలమని తెలియజేశారు.రష్యాలో కూడా ఈ భాష నేర్చుకోవడానికి ముందుకు వస్తున్నారని తెలియజేశారు.ఈ సమావేశంలో విద్యాసాగర్ రెడ్డి,శోభ,రమణకుమారి,చంద్రశేఖర్,శృతి,జగన్,నవనీత ,భాస్కర్ రెడ్డి,సంతోషి లక్ష్మి,రాజమౌళి,పద్మజా శారద,భబిత,అరుణ,వాసంతి హసీనా,రైముద్దిన్ రాజ్ కుమార్ విజయ్,ఆది శ్రీనివాస్,కల్పన,వంశీ,ఆగస్టిన్ పాల్ ఝాన్సీ,సాయిబాబా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# దేవి నవరాత్రి ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్మండల దండు మల్కాపూర్ బస్టాండ్ ఆవరణలో నిర్వహించే దేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ నవదుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి కరపత్రాలు గురువారం దేవాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఈనెల 22 నుంచి దేవి శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభమై అక్టోబర్ రెండు వరకు కొనసాగుతాయన్నారు.అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు వైభవంగా జరిగే అమ్మవారి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీ పెద్ది శ్రీధర్ శర్మ గారు,కరపత్రాల దాతలు బుర్ర శివ కుమార్ గౌడ్,పక్కిరు ప్రభాకర్ రెడ్డి,కమిటీ సభ్యులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్,భారత సురేందర్ రెడ్డి, ఏర్పుల ప్రసాద్,పక్కిరు వంశీదర్ రెడ్డి, దౌడి లింగస్వామి,సోమ రాఘవేందర్ రెడ్డి,ఎల్లంకి శివ,చందుపట్ల సాయి నేత,మండోలోజ్ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ జన్మదిన సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్.. ఆవుల శ్రీనివాస్




తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధిభారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా తరిగొప్పుల మండల కేంద్రంలో 20 09 2025 శనివారం రోజున రైతు వేదిక నందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోమెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. తరిగొప్పుల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ నందు ముఖ్యంగా కంటి సమస్యలు, ఉన్నవాళ్లకు పరీక్ష చేసి కళ్లద్దాలు ఇవ్వబడును, గుండె సంబంధిత వ్యాధులకు ఈసీజీ పరీక్షలు నిర్వహించి బ్లడ్ టెస్ట్, బీపీ షుగర్, పరీక్షలు చేయబడును కావున తరిగొప్పుల మండలంలో ఉన్నటువంటి ప్రజలందరూ ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుచున్నాము



# మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ...

– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 ( ప్రజా గొంతుక)

జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల కేంద్రంలోని ఇంటర్మీడి యట్ జిల్లా విద్యాధికారి ఎం.హృదయ రాజు నేడు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఫేషియల్ రిజిస్ట్రేషన్ ను పరిశీలించి, అధ్యాపకులకు యూడైస్ పోర్టల్ లో సిబ్బంది వివరాలను సమగ్రంగా నవీకరించమని సూచించారు.అలాగే, విద్యార్థుల హాజరు శాతం మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ చూపించి, పాఠ్యాంశాలను నిరంతరం బోధిస్తూ అంతర్గత పరీక్షలను సమయా నుకూలంగా నిర్వహించడం ద్వారా ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.జిల్లా విద్యాధికారి పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై, నిరంతర హాజరు ప్రాముఖ్యత, భవిష్యత్ లక్ష్యాల సాధన పై స్నేహపూర్వక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.కృష్ణ, అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులు గౌడ్, గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, మాధురి, రాఘవేంద్ర, శ్రీకాంత్, బాలకృష్ణ, సుధాకర్, నీలవేణి, రంగస్వామి మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి,







ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 18, పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ లోని న్యూ ఎం ఐ జి , విద్యుత్ నగర్ కాలనీ లోనీ సెంటర్ ట్యాంక్ వద్ద బుధవారం విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ గోవిందమాంబ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమం వంటి కార్యక్రమాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాదిమంది భక్తులు స్వామివారి పూజలో పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు అని కార్యనిర్వాహకులు తెలిపారు,శ్రీ గోవిందమాంబ విశ్వకర్మ సంఘం న్యూ ఎంఐజి అధ్యక్షులు రవిచారి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరంల నుండి ఈ కార్యక్రమం శ్రీ గోవిందమాంబ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు, సంఘం ఉపాధ్యక్షులు మధుసూదనాచారి,బిక్షమాచారి, బ్రహ్మం చారి, నాగాచారి, ఎం కళ్యాణ చారి, వి వీరబాబు, దుర్గ ప్రసాద్ చారి, శ్రీనివాసచారి, ఓంకార చారి, రాజకీయ ప్రముఖులు ,భక్తులు కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## తప్పుడు వార్తలను పుకార్లను తీవ్రంగా ఖండించిన

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్కొన్ని చానల్లో సోషల్ మీడియాలో నా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బ తినే విధంగా తప్పుడు వార్తలు వస్తున్నాయని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగొపాల్ రెడ్డి అన్నారు. వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఆంధ్రజ్యోతి పేపర్ ని తలపించేలా అందజ్యోతి అనే పేరుతో ప్రింట్ చేసి కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదన్న రాజగోపాల్ రెడ్డి అనే శీర్షికన నేను అనని మాటలు అన్నట్లు ప్రచురిస్తున్నారు.కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి మొట్టమొదటి అసెంబ్లీలో ప్రస్తావించిందే నేను నాకు మంత్రి పదవి రానందుకు రేవంత్ రెడ్డి పైన, ప్రభుత్వం పైన నేను అనని మాటలను అన్నట్టు తప్పుడు కథనాలను సృష్టించి అబద్దాలను ప్రచారం చేస్తున్నారు.నా పైన వచ్చే తప్పుడు వార్తలను అబద్దాలను తీవ్రంగా ఖండిస్తున్నా.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఒకసారి ఎంపీగా ఒకసారి ఎమ్మెల్సీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాకు కాంగ్రెస్ పార్టీ అన్న సోనియా గాంధీ అన్న రాహుల్ గాంధీ అన్నా ఎంతో అభిమానం మా కుటుంబమే కాంగ్రెస్ పార్టీ నేపథ్యం.నేను రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని, పార్టీ పెడుతున్నానని తప్పుడు వార్తలు రాస్తున్నారు. కొందరు గిట్టని వ్యక్తులు నా ప్రతిష్ట దెబ్బతీయడానికి సోషల్ మీడియా ద్వారా అవస్తవాలు పుకార్లు ప్రచారం చేస్తున్నారు. దయచేసి తెలంగాణ సమాజం పుకార్లను నమ్మకండి.కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కొన్ని సందర్భాలలో అంతర్గతంగా బహిర్గతంగా ఈ విధంగా చేస్తే బాగుంటుంది అని కొన్ని వేదికల్లో చెప్పడం జరిగింది. నేను మా నాయకులు కలిసి గుంటూరులో ప్రవేట్ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత అటు నుండి విజయవాడ వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకొని వద్దామని వెళ్తున్నాం.దానికి నేను జగన్ ని కలవడానికిబ్ వెళు న్నానని దుష్ప్రచారం చేస్తున్నారు.నా రాజకీయం గురించి నా భవిష్యత్తు గురించి నేను మీడియా సమావేశం పెట్టి చెబుతాను తప్ప అప్పటివరకు ఈ దుష్ప్రచారాలను నమ్మకండని తెలంగాణ సమాజాన్ని కోరుతున్నాని అన్నారు.

# గాందేయవాది ఆదర్శప్రాయుడు.... కంది సూర్యనారాయణ







నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:18 గాందేయవాది కంది సూర్యనారాయణ ఆదర్శప్రాయుడు వెనుకబడిన బీసీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఆదర్శపురాయుడని నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకుడు డివి నరేంద్రరావు అన్నారు. రవీంద్ర భారతిలో తెలంగాణ నాయి బ్రాహ్మణ చైతన్య సమితి అధ్యక్షుడు చేర్యాల రాకేష్ ఆధ్వర్యంలో సూర్యనారాయణ దంపతులకు జరిగిన సన్మాన ఉత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 94 సంవత్సరాల వయసులో కూడా యువకులతో పోటీపడుతూ సంఘానికి చేస్తున్న సేవలు ఎనలేనివని అన్నారు. అందరిని సమంగా ప్రేమిస్తూ అవిశ్రాంతంగా శ్రమిస్తూ ఇతరులను ప్రోత్సహించే సహృదయుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సూర్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన విద్యార్థులకు హైదరాబాదులో హాస్టల్ సౌకర్యం ఏర్పాటు చేసి కంప్యూటర్, మహిళలకు కుట్టు శిక్షణ వంటి కార్యక్రమాలు చేస్తే యువత పెడదారిన పోకుండా ఉంటుందని, తద్వారా వారిలో కూడా సేవాభావం ఏర్పడుతుందని అన్నారు. చేర్యాల రాకేష్ సంఘానికి సేవ చేస్తూ అనేక సామాజిక కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా పలువురు సూర్యనారాయణ, సుగుణ దంపతులను గజమాలలతో, సన్మాన పత్రాలు, జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ రాపోలు సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రిటైర్డ్ ఆర్డిఓ సూర్యనారాయణ, దేవరకొండ నాగరాజు, చెన్నారం మల్లేష్, వనపట్ల సుబ్బయ్య, గుర్రప్ప, యాక నారాయణ, కొలనుపాక కుమారస్వామి, యాదగిరి, నేలపట్ల చంద్రశేఖర్, నేలపట్ల రమేష్, ముక్త శీను, గాంధీ బాబు, ఎం అనంత దుర్గాప్రసాద్, ఈ శ్రీకాంత్, దుగ్యాల ప్రేమ్ నాథ్, సుధీర్,కంది వెంకట్, హనుమాన్ ప్రసాద్, శ్రీనివాస ప్రసాద్, భజరంగ్ ప్రసాద్, కపిల్ ప్రసాద్, సంధ్య సునంద, మంజుల, మాధవి, కవిత, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు

# లింగోజిగూడెం ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ భారత్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ 3వ, వార్డు (లింగోజిగూడెం) 28,29 వ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా సేవా పక్షం-2025 గాను స్వచ్ఛభారత్, ఆత్మనిర్భర భారత్, వికసిత్ భారత్, రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పలు సేవా కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యొక్క కార్యక్రమంలో లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణగోని శంకరయ్య పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి కడారి ఐలయ్య పర్నే అంజిరెడ్డి ఉదరి రంగయ్య పర్నే శేఖర్ రెడ్డి ఎర్రగోని మల్లేశం బోసి కృష్ణ పిల్ల శ్రీధర్ బాతరాజు గణేష్ శివశంకర్ బొడ్డు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి ఎంపీడీవో జలంధర్ రెడ్డి

వలిగొండ ప్రజా గొంతుక నేటి బాలలే రేపటి పౌరులు అని వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలో వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో జలంధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శి కిరాలను అధిరోహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ భాస్కర్ ఉపాధ్యాయులు నాగేందర్ గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు కారోబార్ రాజు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 18) సూర్యాపేట: ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని 13వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కస్పరాజు రమేష్ అన్నారు జిల్లా కేంద్రంలోని భాషా నాయక్ తండాలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లు గ్రామ ప్రజలకు అక్కడ ఉన్న నివాసితులకు ఇబ్బందికరంగా ఉండడతో మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు కస్పరాజు రమేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి రోడ్డుకు ఇరువైపులా ఉన్న గడ్డి చెట్లు తీపించి శుభ్రం చేపించినట్లు తెలిపారు. ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నట్లయితే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండోచ్చని తెలిపారు. కార్యక్రమంలో వార్డు జవాన్ రఫీ, మున్సిపాలిటీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి, రాజు, మహేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు





### టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలను

## విజయవంతం చేద్దాం

గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక. రంగా రెడ్డి జిల్లా బ్యూరోశంషాబాద్, మహేశ్వరం కందుకూరులో ఈనెల 26న జరగనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మూడో మహాసభలను విజయవంతం చేద్దామని రాజేంద్రనగర్ నియోజకవర్గ కమిటీ సభ్యులు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు తీర్మానించారు. జిల్లా మహాసభల గోడపత్రికను గురువారం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, మైలార్దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు అలమనేటి గోపాల్, కార్యదర్శి ఇలిటం బుచ్చన్న, మాజీ అధ్యక్షుడు కలాల్ సుదర్శన్ గౌడ్, సలహాదారు కోళ్ల యాదయ్య, ఎం. శ్రీనివాస్, పి. శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పంతంగి ప్రభుత్వ పాఠశాలకు

## జిల్లా స్థాయి అవార్డు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లాలో 16వ తేదీ జరిగినటువంటి జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాలో చౌటుప్పల్ మండలంలో ఎంపీపీఎస్ పంతంగి పాఠశాల నుండి డి.మంజుశ్రీ తయారుచేసిన పరిసరాల విజ్ఞాన విభాగంలో "చెట్లు మరియు మొక్కల ఉపయోగాలు" అనే టిఎల్ఎం గాను జిల్లా స్థాయి అవార్డు వచ్చింది. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి చేతులమీదుగా ఈ అవార్డు స్వీకరించడం జరిగింది. చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్ల బాలరాజు గారు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించి హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఇట్టి టి ఎల్ ఎం ను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది.

## ఎంజీయూ టీపీడీఎంఏ అధ్యక్షులుగా తీకుళ్ళ శ్రీనివాస్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్,(సెప్టెంబర్ 18) సూర్యాపేట : మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్య సంఘం నూతన అధ్యక్షులుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తీకుళ్ళ శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ లో బుధవారం జరిగిన సమావేశంలో సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు. సంఘ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.సత్యం గౌడ్, కోశాధికారిగా సుదినమోని హనుమంతు యాదవ్, ఉపాధ్యక్షులుగా మెండు వెంకటరెడ్డి, సుభాష్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.శంకర్, కమిటీ సభ్యులుగా నాగేందర్ రెడ్డి, సైదారావు, భాస్కరరావు, సుభాష్ రెడ్డిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి తమను ఆదుకోవాలని కోరారు.

## 10 మందిని రక్షించిన దేవిసింగ్ ధైర్యసాహసాన్ని గుర్తించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 18)మెదక్ జిల్లా రాజపేట్ బ్రిడ్జ్ వద్ద గంగమ్మ వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తున్న సమయంలో, కొందరు ప్రజలు నీటి ప్రవాహాన్ని వీక్షించడానికి అక్కడికి చేరుకున్నారు తీవ్ర నీటి ప్రవాహం కారణంగా బ్రిడ్జ్ రెండు వైపులా ఉన్న రహదారులు దెబ్బతినడంతో, బ్రిడ్జ్‌పై దాదాపు 10 మంది చిక్కుకుపోయారు. ఈ విషయం గమనించిన రాజపేట్ తండాకు చెందిన దేవిసింగ్ అనే యువకుడు, గ్రామ మాజీ సర్పంచ్ కిషన్ ప్రోత్సాహంతో ధైర్యంగా ముందుకు వచ్చి, తాడును ఒకవైపు చెట్టుకు కట్టి బ్రిడ్జ్‌పై చిక్కుకున్న వారి వద్దకు చేరి, దాదాపు 5 గంటల పాటు శ్రమించి వారందరినీ సురక్షితంగా ఒడ్డుకు చేర్చాడుతన ప్రాణాలను పణంగా పెట్టి 10 మందిని రక్షించిన దేవిసింగ్ ధైర్యసాహసాన్ని గుర్తించి, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ , జిల్లా పోలీస్ కార్యాలయంలో దేవిసింగ్‌ను, ఆయన తండ్రి శ్రీ దనూజ గారిని, రాజపేట్ తండా మాజీ సర్పంచ్ కిషన్ ని ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "మానవ సేవే మాధవ సేవ" అని ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయం చేయాలని ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఒకరికొకరు సహాయపడాలని తెలిపారు పోలీస్ ఎన్డీఆర్ ఫ్ ఎస్డీఆర్ఎఫ్ మరియు ఫైర్ డిపార్టుమెంట్ లు ఇటీవల సంభవించిన వర్షాలకు వరదలలో చిక్కుకుపోయిన 350 ప్రజల్ని కాపాడారని ఎస్పీ తెలిపారు. దేవీసింగ్ పేరును జాతీయ స్థాయిలో ధైర్య సాహసలకు అందించే పురస్కరలకు సైతం నామినేషన్ వేసే విదంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ .ఎస్ మహేందర్ మరియు మెదక్ డియస్పి డి. ప్రసన్న కుమార్ మరియు మెదక్ రూరల్ సీఐ రాజా శేఖర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికి తీయాలి



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 18)గురువారం మెదక్ మండలంలోని మంబోజి పల్లి లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న పరిసరాలను, వంటశాలను, వాటర్ సౌకర్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న అనేక రకాల శక్తి సామర్థ్యాలను వెలికి తీసి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లో ఉందని వారిని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. విద్యార్థులతో సరదాగా ముచ్చటించి పలు ప్రశ్నలను అడిగారు వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఆదర్శనీయం...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 ( ప్రజా గొంతుక ) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు జరిగిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనటువంటివివెంకటేష్ ,నారాయణ ప్రభు , శుభ, రేణుక, క్రాంతికుమార్,ఋషి రాజు, కే ఎ జ్యోతి, విజయ భాస్కర్ రెడ్డి, రిజ్వానా,అరుణ, శ్రీలత,జగదీష్,నల్లన్న, రాజేశ్వరి లను మండల తహసిల్దార్ ఝాన్సీ రాణి మండల అభివృద్ధి అధికారి ఆంజనేయ రెడ్డి మండల విద్యాధికారి సురేష్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేష్ ,రమేష్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సురేష్ గారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జీవితం ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయమని తెలిపారు. ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుమ్మరి రాములు మృతి పట్ల దిగ్భ్రాంతి



షాద్‌నగర్, సెప్టెంబర్ 17(ప్రజా గొంతుక)కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కుమ్మరి రాములు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి బాధాకరమని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన కొత్తపేటలోని రాములు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రాములు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5 వేలు అందజేయగా, స్థానిక మాజీ సర్పంచ్ నవీన్‌కుమార్ మరో రూ.5 వేలు అందజేశారు. కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లెకర్ నవీన్‌కుమార్, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, పోమలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, నాయకులు నాగిళ్ల వెంకటేష్, జగన్ రెడ్డి, యాదయ్య, క్రిష్ణ, కుమార్ గౌడ్, రజినీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు



జగిత్యాల నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిది రాయికల్ రాయికల్ పట్టణ కేంద్రంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని మండల అధ్యక్షులు సిలివేరి సురేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని భరతమాత విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు డీజే చప్పులతో ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ నాగార్జున కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిలివేరి సురేష్ మాట్లాడుతూ ప్రకృతిలో లభించే వెదురుతో చాటలు, గంపలు,విసనకర్రలు, చిబ్బులు గృహోపకరమైన వస్తువులను అందంగా తయారు చేసి ఊరూరా తిరుగుతూ అమ్ముకొని జీవనం సాగిస్తున్నామని అన్నారు. ఇతర రాష్ట్రాలలో మేదరులు(మహేంద్రులు) ఎస్సీ,ఎస్టీ జాబితాలో కొనసాగితే తెలంగాణ రాష్ట్రంలో బీసీ-ఏ జాబితాలో కొనసాగుతున్నామని దీనివల్ల ఉద్యోగ,ఉపాధి అవకాశాల్లో చాలా నష్టపోతున్నామని, ఎస్టీ జాబితాలో చేర్చి మహేంద్రుల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలో ప్రభుత్వ అసైన్డ్ భూములలో వెదురు మొక్కలను పెంచి దాని ఫలాలను మహేంద్ర కులస్తులకు అందించాలని కోరారు. మండల కేంద్రంలో మహేంద్ర కమ్యూనిటీ భవనం నిర్మాణానికి 20 గుంటల ప్రభుత్వ భూమి మంజూరు చేయాలని, మేదర ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మహేంద్ర కులస్తులకు శిక్షణ ఇప్పించి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు. వ్యాపార విస్తరణ కోసం ప్రభుత్వం సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు అందజేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన మహేంద్ర కులస్తులకు మేదర పింఛన్ మంజూరు చేయాలన్నారు. గడ్డి జాతికి చెందిన వెదురును ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర మేదర సంఘం జిల్లా అధ్యక్షులు ఇందూరి గంగాధర్,రాయికల్ మండల అధ్యక్షులు సిలివేరి సురేష్,పట్టణ సంఘం అధ్యక్షులు ఊరేడి లక్ష్మీనర్సయ్య,రాజేశం, చంద నర్సయ్య,ఆశాలు, మల్లయ్య,ప్రతాప్, కనికరం స్వామి,సాయిలు,రాజేశం, శేగంటి శేఖర్,గోపి,రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కఠిన చర్యలు



ప్రజా గొంతుక.శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్నగడ్డ చెరువులో ఎఫ్టిఎల్‌లో అక్రమంగా నిర్మించిన భారీ షెడ్లను హైడ్రా అధికారులు కూల్చివేశారు. చెరువును ఆక్రమించి నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేయడంతో



అధికారులు గురువారం ఉదయం దండయాత్ర చేశారు. ఇంతకుముందే షెడ్డు యజమానికి నోటీసులు ఇచ్చినా పట్టించుకోకపోవడంతో, హైడ్రా బృందం చెరువు పరిధిలో వేసిన షెడ్డు నిర్మాణాన్ని ధ్వంసం చేసింది. అనంతరం అక్రమంగా ఏర్పాటైన వెంచర్‌లోని వాటర్ ట్యాంకును కూడా కూల్చివేసింది. చెరువులు, ఎఫ్టిఎల్ ప్రాంతాలను ఆక్రమించి ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. "ప్రజల ఆస్తి అయిన చెరువులను రక్షించడం మా బాధ్యత. అక్రమాలకు పాల్పడితే కఠినంగా ఎదుర్కొంటాం" అని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. ప్రజల ఫిర్యాదులకు స్పందించి భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ నిర్మాణాలపై నిరంతరం చర్యలు కొనసాగిస్తామని హైడ్రా అధికారు లు స్పష్టం చేశారు.

### తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల బతుకమ్మ

## పాటల పుస్తక ఆవిష్కరణ

శ్రీ వాసవి సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో పుస్తకాల ఆవిష్కరణ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే అతి పెద్దపండుగ బతుకమ్మ పండుగ అని శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పై శ్రీ వాసవి సేవాసమితిజిల్లా గౌరవ అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్తా,సభ్యులతో కలిసి నూతన తయారు చేయించిన బతుకమ్మ పాటల పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరముల క్రితం వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి స్థాపించిన శ్రీ వాసవి సేవాసమితి అనే స్వచ్ఛంద సంస్థ సూర్యాపేట జిల్లా కేంద్రంలో మొట్ట మొదటగా నూతనముగా ఏర్పాటు చేసి మొట్ట మొదటి కార్యక్రమం గా ఆధ్యాత్మిక సేవా కార్య క్రమం తీసుకొని భక్తుల సహకారంతో 1000 పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ వాసవి సేవాసమితి ద్వారా మున్ముందు ఎన్నో సామాజిక,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నేటి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంతో నిరంతరం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజ సేవ లో పాల్గొనే ఆసక్తి గల ఉత్సాహవంతులు సభ్యులుగా చేరవచ్చు అని తెలిపారు. బతుకమ్మ పుస్తకాలు కావలసిన వారు శ్రీ వాసవి సేవాసమితి సభ్యులను సంప్రదించాలన్నారు. ఈ పుస్తక రూప కల్పనకు సహరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి సభ్యులు మిరియాల సుధాకర్, గజ్జల రవీందర్, రాచకొండ శ్రీనివాస్, కొండ అనిల్ కుమార్, మహంకాళి ప్రణీత్, సోమ ప్రవీణ్ కుమార్, వీరవెల్లి విజయ్, సోమ సుమన్, ఈగ విజయలక్ష్మి, దేవరశెట్టి ఉమారాణి, చల్లా భారతి, నీలా ఉమారాణి, వీరవెల్లి ఉమ, బజ్జూరు శ్రీనివాస్, గుండా పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం19సెప్టెంబర్ 2025




# క్రీడలతోనే విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :- విద్యార్థులు జీవితంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి చదువుతో పాటు క్రీడలు కూడా అత్యంత ముఖ్యమని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ అన్నారు.తాడూర్ మండల స్థాయి పాఠశాలల క్రీడా ఎంపిక కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఇఓ రమేష్ కుమార్ హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి అండర్-14, అండర్-17 విభాగాలలో బాలబాలికలకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడలకు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే ఆటగాళ్లను ఈ సందర్భంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పాఠశాల స్థాయి క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని, ప్రతిరోజు వ్యాయామం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు గౌడ్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్, అనిల్ కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వికలాంగునికి సహాయక కర్రలు

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో అందజేత



షాద్‌నగర్, సెప్టెంబర్ 18( ప్రజా గొంతుక)కందివనం పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి వద్దకు వికలాంగుడు శ్రీనివాసులు వెళ్లి తన సమస్యను వివరించారు. “నడవడానికి అవసరమైన చేతికర్రలు లేవు, ఎటు వెళ్లలేకపోతున్నాను. కొంత సహాయం చేయండి” అని ఆయన వేడుకోగా, స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేతికర్రలను అందజేస్తానని హామీ ఇచ్చారు.ఆయన మాట ప్రకారం, శనివారం ఎమ్మెల్సీ కార్యాలయంలో వికలాంగుడు శ్రీనివాసులకు అవసరమైన చేతికర్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు మామిడిపల్లి ఎంపిటిసి కాట్న రవీందర్, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, పోమలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, నాయకుడు నాగిళ్ల వెంకటేష్ చేతుల మీదుగా కర్రలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “వికలాంగుల సమస్యల పట్ల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చూపుతున్న స్పందన ప్రశంసనీయం. సమాజంలో వెనుకబడిన వర్గాలకు తోడుగా నిలుస్తున్నారు” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కందివనం మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# నందిన్నె గ్రామ పెద్దలు వాల్మీకి కులబందువులుసమావేశం...

– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 ( ప్రజా గొంతుక )

జోగులాంబ గద్వాల జిల్లా కే.టి.దొడ్డి మండలం నందిన్నె గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఏర్పాట్లు గురించి వచ్చే నెల 07/10/2025 రోజు న వాల్మీకి మహర్షి జయంతి సంబరాలు గురిం చి సమావేశం కావడం జరిగింది.వాల్మీకి జయంతి రోజున రైతు సంబరాలు.మూడు బండ్ల గిరక పోటిలు..మొదటి బహుమతి..15016/- ధాత మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ నందిన్నె ప్రకాశ్ రావు,రెండో బహుమతి..10016/- ధాత కూరగయల సుక్క నర్సింహులు కానిస్టేబుల్ మల్లికార్జున్ నాయుడు.మూడో బహుమతి..5000/- ధాత కుర్వ డ్రైవర్ శ్రీను.వాల్మీకి కాషాయం శాల్వలు దాతలు..సర్పంచ్ చిన్న భీమా రాముడు ,తలారి బోలప్ప గారు,కోస్గి కుల్లాన్న వెంకటేష్ వాల్మీకి మహర్షి పటం ఊరేగింపు దాత..బోర్ బండి మహదేవ్...చేతిరాళ్ల పోటీలు.మొదటి బహుమతి..10016/- దాత ఆర్.తాయి రెడ్డి,రెండో బహుమతి.. 5000/- మాజీ ఛైర్మన్ డ్రైవర్ ఈరన్న,మూడో బహుమతి..3000/- దాత నెంబర్ భీమయ్య, కబడ్డీ పోటీలు..మొదటి బహుమతి..10000/- దాతలు మాజీ ఛైర్మన్ చిన్న నాగేష్ ,మీ సేవ మౌలాలి,రెండో బహుమతి..పెద్ద భీమా రాయుడు,మూడో బహుమతి.. 3000/- ధాత కోస్గి కుక్క నాగరాజు,వాల్మీకి దేవాలయం కి కలర్ ధాత... దోసాకాయల బి.తిరుపతి, గ్రామ పెద్దలు తదితరులు ఈ సమావేశంలో ఉన్నారు.



# గడ్డం రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పాండురంగారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్18:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం అని కి చెందిన పాండు రంగారెడ్డి మాట్లాడుతూ....చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఉండెల బాబు రావు తదితరులు ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ బాగుండాలిఅని కోరుకునే వ్యక్తిత్వం,అందర్ని చిరునవ్వుతో పలకరించే తత్వం.కల్మషం లేని వ్యక్తి,చెరగనిచిరునవ్వు,చెదరని ఆత్మవిశ్వాసం, మాట ఇస్తే తప్పనితనం, పేదల గురించి ఆలోచించే తత్వం ఇవ్వన్నీ కలబోసిన నాయకుడు రంజిత్ రెడ్డి వారు ప్రజా సేవలో కొనసాగాలని అని అన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్



వెంకటాపురం సెప్టెంబర్ (18) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆదివాసి ఉపాధ్యాయ సంఘాలైన టీఎస్ఏటీఎఫ్, ఏటిఏ ఆధ్వర్యంలో జిల్లా టాప్ మరియు ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్గా బాధ్యతలు స్వీకరించిన ఉపాధ్యాయులు పీర్ల కృష్ణ బాబు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏటీఎఫ్ నాయకులు కోరం సంతోష్ కుమార్ మాట్లాడుతూ, కృష్ణ బాబు చిన్ననాటి నుంచే సేవా దృక్పథంతో ముందుకు సాగుతూ, కష్టపడి ఉద్యోగం సాధించి జిల్లా స్థాయి పదవికి చేరుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వయోజన విద్యను బలోపేతం చేసి జిల్లా సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఏటిఏ రాష్ట్ర నాయకులు పసుల సూర్యనారాయణ మాట్లాడుతూ, వాజేడు మండలం లాంటి మారుమూల ప్రాంతం నుంచి ఉపాధ్యాయ వృత్తిలో చేరి, క్రమంగా ఎదుగుతూ జిల్లా స్థాయి పదవి పొందడం హర్షణీయ మన్నారు. తన ఎదుగుదల అనుభవాన్ని ఆదర్శంగా తీసుకుని, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పదవీ స్వీకర్త పీర్ల కృష్ణ బాబు మాట్లాడుతూ, “జిల్లా స్థాయి టాస్ మరియు ఉల్లాస్ కోఆర్డినేటర్గా ఎంపిక కావడం నాకు గర్వకారణమన్నారు. నా ఎదుగుదలను గుర్తించి సన్మానించిన సంఘాలకు కృతజ్ఞతలు. ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించి, ఏజెన్సీ ప్రాంత వయోజన విద్యను బలోపేతం చేయడానికి కృషి చేస్తాను” అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి సంఘ నాయకులు బొగ్గుల లక్ష్మయ్య, బోదె బోయిన పరమేశ్వరరావు, చిరంజీవి, జజ్జరి నాగేశ్వరరావు, ఇందిరా దేవి, నాగమణి, శిల్ప, భుజంగరావు, రాంబాబు, రామ్మూర్తి, శాంతకుమార్, నాగరాజు జి, విజయలక్ష్మి, టి. విజయలక్ష్మి, సుధాకర్, సరగ్, గణేష్, మౌనిక, నరసింహారావు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# -దళిత జర్నలిస్టుల సంఘీభావానికి వేదికగా 10వ మహాసభలు-

-సామాజిక న్యాయానికి అంకితమయ్యే వేదిక--దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపోగు జాన్ ౧- జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (ప్రజా గొంతుక):



దళిత జర్నలిస్టుల హక్కులు, సమస్యలు, సామాజిక బాధ్యతలపై చర్చించుకునే వేదికగా రాష్ట్ర దళిత జర్నలిస్టుల ఫోరం 10వ మహాసభలు శు క్రవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగనున్నాయని దళిత జర్నలిస్టు వ్యవస్థాపక అధ్యక్షులు కాషా పోగు జానూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది జరుగు ఈ మహాసభలు, జర్నలిజం వృత్తిలో ఉన్న దళితులకు మార్గదర్శకత్వం ఇవ్వడమే కాక, సామాజిక న్యాయ పోరాటాలకు ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్నాయని, ఈ మహాసభలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, మీడియా రంగంలో సమానావకాశాల అవసరం, తదితర అంశాలపై చర్చించనున్నారని, ప్రతి సభ్యుడు హాజరై సంఘీభావాన్ని చాటితేనే ఈ సభలకు అసలైన అర్థం వస్తుందని, ఈ చారిత్రక క్షణానికి సాక్ష్యులవ్వాలని ఆయన కోరారు. శుక్రవారం ఉదయం 11 గంటల లోపు సభా ప్రాంగణానికి చేరుకోవాలని ఆయన సూచించారు.



# మల్యాల లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవకుక్ష కార్యక్రమం

ప్రజా గొంతుక /మల్యాల సెప్టెంబర్ 18

మల్యాల మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 జన్మదిన సందర్భంగా సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా మల్యాల బ్లాక్ చౌరస్తా నుండి మల్యా ఎక్స్ రోడ్ వరకు బిజెపి మల్యాల మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం. కిల్లెట్ రమేష్. బోట్ల ప్రసాద్. బొమ్మెన పరమేష్. పంబాల గంగాధర్. సంత శ్రీకాంత్ రెడ్డి. కటకం లత. పులి సంకీర్త్. డబ్బు గోవర్ధన్ రెడ్డి. గుండెటి గంగారం. ముత్యాల మధు. కటకం హర్షవర్ధన్. తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం ఆవిర్ హాస్పిటల్ నుండి తిమ్మాపూర్ వరకు రోడ్ కోసం

## నిధులు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం

కేంద్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గంలో బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ శ్రీశైలం అవేర్ హాస్పిటల్ నుండి తిమ్మాపూర్ వరకు డబుల్ లైన్ రోడ్డుకు సి.ఆర్.ఐ.ఎఫ్ నిధులు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం....హర్షం వ్యక్తం చేసిన శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో.. శ్రీశైలం హైవే అవేర్ హాస్పిటల్ నుండి తిమ్మాపూర్ వరకు డబుల్ లైన్ రోడ్ కొరకు కేంద్ర ప్రభుత్వం సి.ఆర్.ఐ.ఎఫ్ నిధులు మంజూరు చేస్తున్నట్లు ఈ మేరకు ప్రకటించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులను గమనించిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి , చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ దృష్టికి తీసుకెళ్లి డబుల్ లైన్ రోడ్డు నిర్మించాలని కోరగా గడ్కారీ సానుకూలంగా స్పందించి అవేర్ హాస్పిటల్ నుండి లేమూరు మీదుగా తిమ్మాపూర్ వరకు 14 కిలోమీటర్లకు గాను 38 కోట్లు నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీకి, గంగాపురం కిషన్ రెడ్డికి మరియు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరఫున శ్రీరాములు కృతజ్ఞతలు తెలిపారు.



# షార్ట్ సర్క్యూట్ తో ధ్వంసం అయిన నివాసాలను పరిశీలించిన పారిజాత నరసింహారెడ్డి

మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల ధాతునగర్ లో షార్ట్ సర్క్యూట్ తో ధ్వంసం అయిన నివాసాలను పరిశీలించిన మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఇక ముందు ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, గజ్జెల రాంచందర్, బల్వంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పోరెడ్డి సురేందర్ రెడ్డి, అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఆత్మబంధు కార్యక్రమం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:18




ఆత్మబంధు"-ఎప్పటికీ మీతోనేలి కార్యక్రమంలో భాగంగా లిమన సాగర్-మెరుగైన సాగర్ అంటున్న మన లిబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిరుపేదలకు అండగా నిలుస్తున్న మనలిబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నఅంత్యక్రియలు అనంతరం ఆత్మబంధు (భోజనాలు) పంపిస్తున్న మన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,రైతుబిడ్డ-మన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న నల్లగొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పలు మండలాల పరిధిలో గల వివిధ గ్రామాల్లో మరణించారని తెలుసుకొని వారి కుటుంబాలకి అండగా ఆత్మబంధు పంపిస్తున్న మన ప్రజా బంధువు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నమృతుడు హరిచంద్ నాయక్‌లి,త్రిపురారం మండలం,లచ్యాతండా, నాగార్జునసాగర్ నియోజకవర్గం మృతురాలు బాణావత్ చమ్మలి,పెద్దవూర మండలం,తంగీళ్ళ తండా, నాగార్జునసాగర్ నియోజకవర్గం మృతురాలు ఉడుతల లక్ష్మమ్మ అనుముల మండలం,హాలియ మున్సిపాలిటీ 10%ష్ర% వార్డు, నాగార్జునసాగర్ నియోజకవర్గం మృతురాలు బాణాల మల్లమ్మలి,నిడమనూరు మండలం,గుంటికగూడెం, నాగార్జునసాగర్ నియోజకవర్గం మృతుడు దండుగ ఎల్లయ్య, గుర్రంపోడు మండలం,ములకలపల్లి, నాగార్జునసాగర్ నియోజకవర్గం మృతురాలు గందే ధనమ్మ,త్రిపురారం మండలం,మర్రిగూడెం, నాగార్జునసాగర్ నియోజకవర్గం మృతురాలు రాయంచు లక్ష్మమ్మలి, మాడుగుల పల్లి మండలం,అభంగాపురం, నాగార్జునసాగర్ నియోజకవర్గం మృతురాలు బత్తిని లక్ష్మమ్మ,నిడమనూరు మండలం,ఊట్కూరు, నాగార్జునసాగర్ నియోజకవర్గం మృతుడు తావిటి యాదయ్య గుర్రంపోడు మండలం,కాచారం, నాగార్జునసాగర్ నియోజకవర్గం మృతురాలు ఓరువాల ఈశ్వరమ్మ పెద్దవూర మండలం,పెద్దగూడెం, నాగార్జునసాగర్ నియోజకవర్గం మృతుడు గాలిమెట్టి యల్లయ్య అనుముల మండలం,చల్మారెడ్డి గూడెం, నాగార్జునసాగర్ నియోజకవర్గంఓం శాంతి...ఓం శాంతి...ఓం శాంతి...పైన పేర్కొన్న వారు స్వర్గస్తులు అయ్యినారని పాండన్నకు తెలియగానే వారి కుటుంబాలకి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్‌లి ఆధ్వర్యంలో ఆత్మబంధు కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క కుటుంబానికి 100 చొప్పున భోజనాలు పంపించడం జరిగింది.అణగారిన వర్గాలకు, నిరుపేద కుటుంబాలకు మన ఆత్మబంధు ఎల్లప్పుడు అండగా ఉంటుందని గౌరవ బుసిరెడ్డి పాండన్న పిలుపునిచ్చారు.సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్స్ 9581742356/ 9885147535 7799585859/కు సంప్రదించవలసినదిగా కోరడమైనది. అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది అన్నం పరబ్రహ్మ స్వరూపం" దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరిచేది ఒక్క అన్నదానం మాత్రమే అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.నిరుపేదలని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ ఆత్మబంధు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అల్లీపూర్ విద్యార్థి ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



ఇటీవల జగిత్యాల జిల్లాలోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 25వ తేదీ నుంచి 28వరకు నిజామాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొనుచున్నట్లు పాఠశాల ప్రధానోఉపాద్యాయులు పోరండ్ల కిరణ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థిని పిడి క్రిష్ణ ప్రసాద్, ఉపాద్యాయులు,గ్రామపెద్దలు అభినందించారు.

# వరద కాలువలో గుర్తుతెలియని మహిళ మృతదేహం

ప్రజా గొంతుక / మల్యాల సెప్టెంబర్ 18



మల్యాల మండలం నూకపెల్లి ఎస్సారెస్పీ వరద కెనాల్ లో గుర్తు తెలియని మహిళ మృతదేహం నీటిపై తేలియదుతు కొట్టుకు వచ్చింది... సమాచారం అందుకున్న మల్యాల పోలీసులు ఫైర్ సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని బయటికి తీశారు. ..డెడ్ బాడీ పూర్తిగా కుళ్ళిపోయి ఉండడంతో గుర్తుపట్టలేని స్థితిలో ఉంది... మృతురాలిని ఎవరైనా గుర్తుపడితే ...మల్యాల పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై నరేష్ తెలిపారు..



# "పల్లెటూరు వంటకాలతో మన హెూటల్"

జనగామ సెప్టెంబర్ 18 ,ప్రజా గొంతుక ప్రతినిధి

జిల్లా కేంద్రం సూర్యాపేట రోడ్, కలెక్టర్ ఆఫీస్ సమీపంలో మన విందు హెూటల్ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనగామ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి పాల్గొని హెూటల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గంగం నర్సింహా రెడ్డి మాట్లాడుతూ "జనగామ అభివృద్ధి చెందుతున్న పట్టణం. ఆహారానికి సంబంధించి ఏదైనా కొత్తగా ఉండే కచ్చితంగా రాణించడం జరుగుతున్నది . కొత్త హెూటల్ పల్లెటూరు పట్టణ ప్రజల రుచికరమైన భోజనం అందించాలని అందరి మనసులు గెలుచుకోవాలని అన్నారు. ప్రజలకు రుచికరమైన భోజనం, శుభ్రమైన వాతావరణం, మంచి సౌకర్యాలు అందించే కేంద్రంగా ఈ హెూటల్ నిలవాలని కోరుకుంటున్నాను. యజమానులు విజయవంతంగా ముందుకు సాగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను." అని అన్నారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్, రాష్ట్ర ఓబీసీ సేల్ కార్యదర్శి పరిధుల యాదయ్య గౌడ్, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచరపు బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతికుమార్, నర్మేట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మినారాయణ, జనగామ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి గొలుసుల దుర్గేష్, నర్మేట మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి బాలచందర్ గౌడ్, నర్మేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుర్ర నరేష్ గౌడ్, జనగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారబోయిన ప్రకాష్, అలీంపూర్ ఎంపీటీసీ మంచుత్, మచ్చ ప్రవీణ్, కళ్యాణం సమ్మయ్య, జడల రమేష్ గౌడ్, కొంపెల్లి అంబేద్కర్, కాసు చంద్రయ్య, గొల్లపల్లి నిఖిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ బాల్స్ తో.దోమల నివారణ.!

వినియోగించని వస్తువులో నీటి నిల్వ ఉండరాదు వైద్యులు డాక్టర్ వొడ్నాల రజిత
ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





వర్షాకాలం దృష్ట్యా మురికి గుంతల్లో నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా ఆయిల్ బాల్స్ తో దోమలను నివారించవచ్చని స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వొడ్నాల రజిత అన్నారు.గురువారం రాయికల్ యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని మాదిగ కుంట,వీరాపూర్,క్లబ్ రోడ్డు లోని నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వదిలే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల మురుగు కాల్వలు, చెరువులు,కుంటల్లో నీరు చేరిందని మురుగునీరు ఉండడం వల్ల దోమలు వాటిని ఆవాసంగా మలుచుకోనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో, వినియోగించని వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.దోమల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రత్యేకంగా ఊక, ఇంజన్ ఆయిల్‌తో ఆయిల్‌బాల్‌లు తయారు చేసి నిల్వ ఉన్న నీటిలో వదిలి వేయడం వల్ల లార్వా దశలోనే వాటి నుంచి వెలువడే నూనె నీటి ఉపరితలంపై ఒక పొరలా ఏర్పడి దోమ లార్వాలకు ఆక్సిజన్ అందకుండా చేస్తుందని అన్నారు. తద్వారా దోమలు పెరగడం ఆగిపోయి, డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల వ్యాప్తిని నియంత్రించవచ్చు సూచించారు.ప్రజల ఆరోగ్యం కోసం దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ తయారుచేసి నీటి కుంటలో వదిలిన యువ చైతన్య యూత్ సభ్యులను వైద్యులు,అధికారులు,పట్టణ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ సభ్యులు వాసం రవికాంత్,పుర్రె శ్రీధర్,మచ్చ శేఖర్,వాసం రాజేందర్,మోసరపు సంతోష్, రాంచంద్రం,కొండవత్తిని శ్రీధర్,తుంపేట రాజేష్,రాంబాబు,నాయిని మహేష్,రమణ,చిలివేరి దేవరాజం,కడార్ల శ్రీనివాస్,సామల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గడ్డం రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు
# తెలియజేసినపారిజాతనరసింహారెడ్డి

మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మాజీ చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొని శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# పి.డి.ఎస్.యూ జిల్లా 3వ మహాసభ లో నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉర్దూగర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) జిల్లా మహాసభలు ఎంతో స్ఫూర్తిదాయకంతో జరిగాయని మొదటి రోజు పట్టణంలో విద్యార్థి ప్రదర్శన, రెండవ రోజు ప్రతినిధుల సభ జరిగాయని.రెండవ రోజు ప్రతినిధుల సభలో గత మహాసభ నుండి జరిగిన విద్యార్థి ఉద్యమ కార్యక్రమాలను చర్చించుకొని భవిష్యత్ ఉద్యమ కార్యక్రమాలను రూపొందించుకోవడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ ప్రకటించారు. నూతన కార్యవర్గం.వి.విజయ్ జిల్లా అధ్యక్షుడు.రాజేశ్వరి జిల్లా ఉపాధ్యక్షురాలు.జె.గణేష్ - జిల్లా ప్రధాన కార్యదర్శి.డి.అరుణ్ - జిల్లా సహాయ కార్యదర్శి.పల్లవి కోశాధికారి కార్యవర్గ సభ్యులు.ప్రశాంతి.దీపిక.లోకేష్. రాజేష్.సందీప్.సంతోష్.జీవన్.జంపన్న .దిలిప్.సాయి కిరణ్ జిల్లా నూతన కార్యవర్గాన్ని 19 మందితో అందులో నాలుగు కోఆప్షన్ లతో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలను రూపొందించి ఆమోదించుకోవడం జరిగింది.

# అనుముల ప్రాజెక్టు హాలియా సెక్టార్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:18



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల ప్రాజెక్టు హాలియా సెక్టార్ పరిధిలో పోషణ మాసంలో భాగంగా హాలియ.2 అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి జిల్లా శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి మేడం , మరియు ప్రాజెక్టు అధికారిని ఉదయశ్రీ మేడం , హాజరైనారు తల్లులకు కిషోర్ బాలికలకు రోజువారి తీసుకునే ఆహారంలో ఉప్పు చక్కెర నూనె తక్కువ మోతాదులో తీసుకోవాలని ఎక్కువ తీసుకోవడం వల్ల కలిగే అనర్థాల గురించి చెప్పడం జరిగింది గర్భిణీ బాలింతలు కిశోర బాలికలు తీసుకోవలసిన పోషణ గురించి మరియు చిన్న వయసులో వివాహం చేసుకోవడం వల్ల కలిగే అనర్థాల గురించి, బాలికలు లైఫ్ లో బాగా సెటిల్ అయిన తర్వాత వివాహం చేసుకోవాలని స్థానికంగా దొరికే మిల్లెట్స్, ఆకుకూరలు కూరగాయలు పండ్లు రోజు వారి ఆహారంలో ఉండేలా చూసుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, కె .రమాదేవి, భవిత స్కూల్ టీచర్, వాణి అంగన్వాడీ టీచర్స్, వజ్రమ్మ విజయ నర్మద మంగమ్మ శంకరమ్మ కిశోర బాలికలు తల్లులు పాల్గొనడం జరిగింది.......




# పలు వార్డులలో పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి గారు 18,వ వార్డులో పైలాన్ పార్క్ నీ సందర్శించారు. పార్కులో తిరుగుతూ యోగ పరికరాలు పరిశీలించారు.ఆహ్లాదకరమైన వాతావరణం తలపించే విధంగా మొక్కలు పెంచాలని కమిషనర్ గారు వర్కర్లకి ఆదేశించడం జరిగినది. పిచ్చి మొక్కలు తొలగించి పార్క్ పరిశుభ్రతతో ఉంచాలని అన్నారు.19,వ వార్డులో ఊర చెరువు కట్టపై పూల మొక్కలు నాటించడం జరుగుతున్నది.మొక్కలు నాటే పనులు పర్యవేక్షించారు. చెరువు చుట్టూరా పచ్చని చెట్లు పెంచాలని అన్నారు13,వ వార్డులో వెంకటరమణ కాలనీ పరిశీలించారు డ్రైనేజీ మరియు రోడ్డు మరమ్మతులు చేపట్టుటకై సంబంధించిన అధికారులతో మాట్లాడారు. కాలనీ పరిశుభ్రత గురించి శానిటేషన్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడారు కాలనీ వాసులతో వార్డు సమస్యల పై వివరించారు.వెంకటరమణ కాలనీ వాసుల ఫిర్యాదుల మేరకు కాలనీని సందర్శించిన మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కుమార్ రాఘవ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, ఈ ఈ రేణు కుమార్, కాలనీ ప్రజలు స్వామి,నందగిరి పరమేశ్, మహేష్, షేక్ జానిమియ పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

# బడుగు బలహీన వర్గాలకు ఆపదలో ఆసరాగా నిలుస్తున్న ఆపద్బాంధవుడు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై ప్రజల్లో ఆదరణ, ఆప్యాయత పెరుగుతోంది బీఆర్ఎస్ కార్యకర్తలు అక్రమ కేసులకు భయపడొద్దు %-% ఎమ్మెల్సీ
కొత్తపేట, ఇప్పలపల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ స్థానిక నాయకుల చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ షాద్‌నగర్, సెప్టెంబర్ 17 (మన సాక్షి గొంతుక):





కేశంపేట మండలం లో, బడుగు బలహీన వర్గాల పక్షాన ఎప్పుడూ నిలబడి, ఆపదలో ఉన్నవారికి తోడుగా నిలుస్తూ ఆపద్బాంధవుడిగా పేరొందిన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పై ప్రజల్లో ఆదరణ, ఆప్యాయత మరింతగా పెరుగుతోంది.కేశంపేట మండలంలోని కొత్తపేట, ఇప్పలపల్లి గ్రామాల్లో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల గ్రామాల్లోనే స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు.కొత్తపేట గ్రామానికి చెందిన కొండి రమేష్, ప్యారసాని లక్ష్మమ్మ, ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కొమ్ముగారి అశ్విత్, కొమ్ముగారి అక్షయ్ కుమార్ లకు చెక్కులు మంజూరయ్యాయి.ఈ చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్సీపై తమ అభిమానాన్ని, ఆప్యాయతను వ్యక్తం చేశారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వ్యాఖ్యలు:"సమాజంలోని వెనుకబడిన వర్గాలు, బలహీన వర్గాలకు అండగా నిలవడం నా ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నాను. సీఎంఆర్ఎఫ్ సహాయం పేద కుటుంబాలకు ఊరటగా ఉంటుంది. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల కోసం పోరాడుతుంటే వారిపై పెట్టే అక్రమ కేసులకు ఎవరూ భయపడవద్దు. అవసరమైతే కార్యకర్తల కోసం ఎక్కడికైనా వెళ్లడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ప్రజా సమస్యల పరిష్కారంలో, పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ అండగా ఉంటాను" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లెకర్ నవీన్ కుమార్, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి జంగయ్య, కేశంపేట మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, అల్వాల్ మాజీ సర్పంచ్ శ్రీను, పోమలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, తొమ్మిది రేకుల మాజీ ఎంపిటిసి యాదయ్య, నిడదవెల్లి మాజీ సర్పంచ్ జంగయ్య, సంతాపూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల వెంకటేష్, బద్రు నాయక్, నరేష్, సాజిద్, ఇప్పలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్, క్రిష్ణ, కుమార్ గౌడ్, కర్నాటి దర్శన్, మహేందర్ రెడ్డి, రజినీకాంత్ గౌడ్, వెంకటయ్య, సంతోష్, భాను, విజయ్, మురళి, గడ్డమెది శ్రీను, రామస్వామి, సహదేవ్, సత్తయ్య, డాక్టర్ వెంకటేష్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబమునకు ధైర్యం చెప్పిన .నర్సింహా రెడ్డి

నర్మెట సెప్టెంబర్ 18 ప్రజా గొంతుక ప్రతినిధి

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి గారు మరోసారి తన మనసుకు దగ్గరైన ఆత్మీయతను చూపించారు.నర్మేట మండలంలోని అమ్మాపురం గ్రామంలో గుంటిపల్లి అంజయ్య గారి తమ్ముడు శ్రీనివాస్, వారి తల్లి గుంటి ఆగమ్మ, అలాగే పండ్ల పెద్ద నర్సయ్య గారు ఇటీవల మరణించిన విషయం తెలిసిన వెంటనే, గంగం నర్సింహా రెడ్డి గారు స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ "ఇలాంటి కష్టకాలంలో నేను మాత్రమే కాదు, కాంగ్రెస్ కుటుంబం అంతా మీతోనే ఉంది. మీ బాధను పంచుకోవడం మనందరి బాధ్యత" అని ఆత్మీయంగా భరోసా కల్పించారు.ఆయన పరామర్శతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నర్మేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు పండ్ల బలనర్సయ్య, మాజీ ఎంపీటీసీ బైరగోని సురేందర్, మాజీ ఉపాసర్పంచ్ బైరగోని లక్ష్మయ్య, గంగం సుధాకర్ రెడ్డి, గంగం ప్రభాకర్ రెడ్డి, బైరగోని స్వామి, మేడుదుల చంద్రయ్య, చంద్రారెడ్డి, భూపాల్ రెడ్డి, గొపాల్ రెడ్డి, బైరగోని పరుశరామ్, గంగం రాజిరెడ్డి, ఇర్రి చంద్రరెడ్డి, మామిండ్లా బలనర్సు, చెక్కిళ్ల సిద్దయ్య, రాజు, ఉప్పలయ్య, భూమయ్య, రాజు వెంకట్ నర్సయ్య, నీలం యాదగిరి, బైరు బిక్షపతి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నియోజవర్గ అభివృద్ధి కోసం


సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి..
ప్రజాగొంతుక//నర్సాపూర్ సెప్టెంబర్//



తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో గురువారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మర్యాదపూర్వకంగాకలిసి పలు వినతిపత్రాలు అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను సమర్పించారు.వాటిలో ప్రధానంగామెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలనిఅంతారం గ్రామాన్ని కౌడిపల్లి మండలంలో కలపాలనినర్సాపూర్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గ కేంద్రంలో కోర్టు భవనం, ఆర్డీఓ, ఎమ్మార్వో, అగ్రికల్చర్ కార్యాలయాలు నిర్మించాలని,కొత్తగా ఏర్పడిన చిలిప్‌చేడ్, మాసాయిపేట మండల కేంద్రాల్లో ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఆర్ అండ్ బి శాఖ కింద రహదారి విస్తరణకు రూ.156 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు.ముఖ్యమైన ప్రతిపాదనలు ఇలా ఉన్నాయి పిల్లికొట్యాల్ చండి (ఎల్దుర్తి మార్గం రహదారి (కిమీ 5/4 నుండి 25/5 వరకు) రూ.60 కోట్లు.పోతంశెట్టిపల్లి ఎల్దుర్తి తూప్రాన్ రహదారి (కిమీ 0/0 నుండి 18/5 వరకు)రూ.52 కోట్లచండి కానుకుంట %శ% రోడ్డు (కిమీ 0/0 నుండి 1/5 రూ.4 కోట్లు ధర్మసాగర్ మంగళపర్తి రహదారి (కిమీ 0/0 నుండి 13/250 వరకు)రూ.40 కోట్లు అదే విధంగా పంచాయతీరాజ్ శాఖ కింద రహదారులు,వంతెనల నిర్మాణానికి రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయాలని సీఎంను కోరారు.వాటిలోహైదరాబాద్ మెదక్ పిడబ్ల్యుడి రోడ్ నుండి దౌల్తాబాద్ చిట్కుల్ పిడబ్ల్యుడి రోడ్ శీలంపల్లి వరకుకొనంపేట రహదారి అభివృద్ధి,రాజీపేట్ తిమ్మాపూర్ జాజీ తండా మార్గం వద్ద హెచ్ఎల్ బి వంతెన నిర్మాణం,ముచ్చర్ల ఎల్లాపూర్ రహదారి అభివృద్ధిపిల్లికుంట్ల తండా దౌజా తండా రహదారి,సికింద్లాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయం రహదారిసీతారాంపూర్ హెచ్ఎంబి పిడబ్ల్యుడి రోడ్డు రహదారి,గుండ్లపల్లి మధిరా నర్సాపూర్ రహదారి,రుస్తంపేట్ రామచంద్రాపురం రహదారి అభివృద్ధికి ప్రతిపాదనలు ఉన్నాయి నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రతిపాదించిన పలు రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అన్ని అభ్యర్థనలపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి,నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తెలిపారు.

# బెక్కెం గ్రామంలో స్వచ్ఛభారత్ శక్తి కేంద్రం కార్యక్రమం

బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ధారాసింగ్. బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య. బిజెపి పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ గణేష్ రెడ్డి. బిజెపి పార్టీ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కత్తి జానీప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి ప్రతినిధి, సెప్టెంబర్ 18:







%చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామంలో గ్రామంలో చిన్నంబావి మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ శక్తి కేంద్రం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు ధారసింగ్, కురువ చిన్న మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, పాల్గొన్నారు. మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ ఇల్లు, గల్లి, బడి, గుడి, పని చోటు, బస్టాండ్లు ప్రతి చోటు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు, ఈగలు, అంటు రోగలు రాకుండా పరిశుభ్రత పాటించాలని, క్రిములను తరిమి కొట్టాలని, వ్యక్తిగత శుభ్రత, ఇంటి శుభ్రత, పరిసరాల శుభ్రత, గ్రామ శుభ్రత కోసం అందరు పనిచేయాలని గ్రామ ప్రజలందరికీ తెలియజేయడం జరిగింది. శుభ్రత లేకపోవడం రోగాలకు మూల కారణమని అందుకే మన ఊరును శుభ్రంగా ఉంచుకుంటే మనమందరం బాగుంటామని మనం బాగుంటే గ్రామం బాగుంటుంది అనే సందర్భంగా తెలియజేశారు. గ్రామం బాగుంటే రాష్ట్రం బాగుంటుంది. రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటుందని భావించిన మన ప్రధాని నరేంద్ర మోడీ కోరిక మేరకు మనమందరం మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం లక్ష్యంగా పనిచేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గణేష్ రెడ్డి, మండల నాయకులు గోపి నాయుడు, సాయి ప్రణీత్, దాసరి నారాయణ, డి వెంకటయ్య, గ్రామ నాయకులు డి యన్ రాము, హరికాంత్, గ్రామ ప్రజలు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం వీరేందర్ గౌడ్

మండల అధ్యక్షుడు టీ.యాదిష్ ఆధ్వర్యంలో వీరేందర్ గౌడ్ సన్మాన కార్యక్రమం
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. బిజెపి మండల అధ్యక్షులు యాదేశ్ మాట్లాడుతూ...బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన తుళ్ళ వీరేందర్ గౌడ్ ని బిజెపి మండల అధ్యక్షులు టీ.యాదిష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు అయిల్లా యాదయ్య గౌడ్,దేశ్య నాయక్,ఉపేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు టీ.యాదిష్ మాట్లాడుతూ:- వీరేందర్ గౌడ్ పార్టీకి అందిస్తున్న విశేష సేవలు ప్రశంసనీయమైనవి.రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి ఆయన నాయకత్వం దిశా నిర్దేశం చేస్తుంది.భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో బిజెపి మరింత బలంగా ఎదగడానికి ఆయన కృషి చేస్తారు అని పేర్కొన్నారు.జిల్లా నాయకులు కూడా మాట్లాడుతూ వీరేందర్ గౌడ్ నియామకం ప్రతి కార్యకర్తలో ఉత్సాహాన్ని నింపింది.ఆయన మార్గదర్శకత్వంలో పార్టీని ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి తీసుకువెళ్లడానికి కృషి చేస్తాం అని తెలిపారు.తుళ్ళ వీరేందర్ గౌడ్ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యకర్తల సహకారంతోనే పార్టీ విజయాలు సాధ్యమవుతాయి.ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం అని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహాన్ని ప్రదర్శించారు

# ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ ప్రాధాన్యం

ఫరూక్ నగర్‌కు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
షాద్‌నగర్, సెప్టెంబర్ 17 (ప్రజా గొంతుక)



ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఫరూక్ నగర్ మండలానికి చెందిన రూ.15 లక్షల విలువైన 48 చెక్కులను ఆయన పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు వ్యక్తిగతంగా అందజేశారు.ఎమ్మెల్యే శంకర్ వివరించారు %-% ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ, ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి లోపాలు రావద్దని, ఆరోగ్యశ్రీ మరియు సీఎం సహాయనిధి కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతున్నాయని అన్నారు.ప్రజలకు అండగా ప్రభుత్వంనిరుపేదలు వైద్యం కోసం వేలు, లక్షలు వెచ్చించాల్సిన అవసరం లేకుండా, ప్రభుత్వం ఎల్లప్పుడూ వారికి అండగా నిలబడుతుందని, వారి ఆరోగ్యాన్ని నిరంతరం రక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే శంకర్ అన్నారు.గత ప్రభుత్వాల వల్ల ఏర్పడిన ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ చిత్తశుద్ధికి ప్రాధాన్యం అని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, దర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జిల్లా అవార్డు గ్రహీతకుఘనసన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



విజ్ఞానం పరంగా మనం ఎంత ఉన్నత ఉపాధ్యాయులైనప్పటికీ మన ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద మధ్య తరగతి కనీస సౌకర్యాలు కూడా లేని పిల్లల స్థాయికి దిగి విద్యా బోధన చేసినప్పుడే మన ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలకు మంచి చదువులు అందుతాయని అదే స్ఫూర్తితో పిల్లల కనీస సామర్థ్యాల స్థాయికి తగ్గట్టు విద్యాబోధన చేస్తున్న చౌటుప్పల్ మండలం కోయలగూడెం ప్రభఉత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు పోరెడ్డి సుజాత రెడ్డి చాలా అభినందనీయులని అందుకే వారిని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక అయ్యారని చౌటుప్పల్ ఎంఈఓ గురువా రావు అన్నారు. కొయ్యలగూడెం ప్రాథమిక పాఠశాలలొ భోజన విరామ సమయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సుజాత ని ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు వెళ్లాలని కోరుతూ ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ఎస్. దుర్గయ్య పి ఆర్ టి యు నాయకులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి కే మాధవ రెడ్డి ఎం. నిరంజన్ రెడ్డి పోచంపల్లి పి.ఆర్.టి.యు మండల ప్రధాన కార్యదర్శి రేగట్టే రాజిరెడ్డి టి పీ యూ ఎస్ జిల్లా నాయకులు కంచర్ల హర్షవర్ధన్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు మేడి యాదయ్య ఉపాధ్యాయులు కంటూ నగేష్ తదితరులు పాల్గొని అభినందించారు.

## పి.ఎ.సి.ఎస్ మహేశ్వరం అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన జయమ్మకు డైరెక్టర్ నాగుల సత్యనారాయణ సన్మానం

(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో...పి.ఎ.సి.ఎస్ మహేశ్వరం నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన చెన్రెడ్డి జయమ్మ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ పాల్గొని,అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన జయమ్మ కి శు భాకాంక్షలు తెలిపారు.రైతుల అభ్యున్నతికి,అవసరమైన యూరియా సరఫరా మరియు ఋణాల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.అదనంగా,గ్రామీణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సమయానుసారంగా చర్యలు తీసుకుంటామని,పి.ఎ.సి.ఎస్ ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని నాగుల సత్యనారాయణ పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేణు గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు



హైదరాబాద్, సెప్టెంబర్ 17(ప్రజా గొంతుక) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేణు గౌడ్ వారి జన్మదినం సందర్భంగా ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచమల్ల జగన్, శంషాబాద్ ధోని ప్రాంతంలో వేణు గౌడ్ స్వగృహంలో ఫిర్యాదు పూర్వకంగా కలిసారు. జన్మదిన వేడుకలో శాలువతో సత్కరించి, శు భాకాంక్షలు తెలియజేశారు.రాచమల్ల జగన్ మాట్లాడుతూ, వేణు గౌడ్ కు ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు అందరికీ ఆదర్శంగా నిలిచే నాయకత్వ లక్షణాలు ఉన్నాయని తెలిపారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

కోరే రమేష్ ......ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులునల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్ :18




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అనుముల మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ కళాశాల నూతన కమిటీ వేసి అనంతరంఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్ మాట్లాడుతూ.పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజ్ రీయింబర్స్మెంట్ పూర్తిస్థాయిలో తక్షణమే విడుదల చేయాలని అన్నారు.తెలంగాణలో ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలనీ, కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో అనుముల మండల కార్యదర్శి బుడియాపాక వర్షిత్ నాగరాజు చరణ్ రాజీవ్ వైశాలి అనిత అంజలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్డెలింగాపూర్ గ్రామంలో విశారాదన్ మహారాజ్ పర్యటన

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





బీసీ ఎస్టీ ఎస్సీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ మా భూమి రథయాత్ర లో భాగంగా వడ్డలింగాపూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి మరియు గిరిజన బాలికల మినీ గురుకుల హాస్టల్ ని సందర్శించి పలు సమస్యలను గుర్తించడం జరిగింది. పిల్లలకు క్లాస్ రూమ్స్ మరియు డార్మెంట్స్ లో సరైన వెంటిలేషన్ లేకపోవడం,వర్షం వచ్చినప్పుడు డార్మెన్సులోకి నీళ్లు రావడం లాంటి సమస్యలను, ఆసుపత్రి పరిధిలో ఉన్న ప్రజలకి నాలుగు పడకలు మాత్రమే ఉండడం, స్టాఫ్ సరిగా రాకపోవడం చికిత్స ఆలస్యం కావడం నీ గుర్తించారు. పిల్లలతో మాట్లాడి భారత రాజ్యాంగ పీఠికను చదివించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మానాల కిషన్ జిల్లా ఇన్చార్జి శ్రీకాంత్ శ్రీనివాస్, శివ,అశ్రాఫ్, జీవన్, స్వామి, రామ్, లక్ష్మణ్ మరియు జేఏసీ కమిటీ సభ్యులు మోడ్దాడు సాయి, బోదాసు జలపతి, బండారి సాయిరాజు, మారంపల్లి రమేష్, నాగుల రమేష్, నలవాల రాము, పాల్గొన్నారు



## -జోగులాంబ గద్వాల జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా ఎన్నికల నోటిఫికేషన్ 15-9-2025 రోజున ప్రకటించగా 16-9-2025 నుండి 17-9-2025 వరకు నామినేషన్ల నిర్ణీత గడువు ముగిసే వరకు కేవలం ఒకటే శేఖర్ ప్యానల్ నామినేషన్ వేయడంతో ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం శేఖర్ ప్యానెల్ ని విజేతలుగా ధ్రువీకరిస్తూ పూర్తి నివేదికను రాష్ట్ర అధ్యక్షులు ఎస్. కె. హుస్సేన్ గారికి పంపడం జరిగింది.

ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పూర్తి నివేదికను పరిశీలించిన అనంతరం ఎన్నికల కమిటీ సభ్యులు ఎం నరసిం హయ్య శెట్టి గారిని మరియు ఆర్కే రామకృష్ణ గారిని ఫోన్లో సంప్రదించి వారి నివేదిక ఆధారంగాలి

1.జిల్లా అధ్యక్షులు : ఎస్.ఎస్.శేఖర్

2.ప్రధాన కార్యదర్శి:

మునిస్వామిజి 3.కోశాధికారి :వెంకట్ రాములు గారిని విజేతలుగా ఆమోదం తెలుపుతున్నాము.తెలంగాణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రకటించారు.



## జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసేది గురువులు: ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 18 (ప్రజాగొంతుక) :

మియాపూర్ డివిజన్ పరిధి జయప్రకాష్ నారాయణ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి మండల ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, గురుపూజోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి లోని ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం చాలా సంతోషంగా ఉంది అని, నవ సమాజ నిర్దేశకులు గురువులను సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియచేసారు. తల్లిదండ్రుల తర్వాత మనం ఎక్కువగా నేర్చుకునేది గురువుల నుండి అని, మన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి శిల్పులని అన్నారు. మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.




## -సేవా పక్షంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం...

– వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 ( ప్రజా గోతుక):

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రంలోని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ సేవా పక్షం లో భాగంగా నేడు స్వచ్ఛభారత్ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో స్వేచ్ఛ భారత్ కార్యక్రమం వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగాజిల్లాఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్,మరియు సేవా పక్షం ఇన్చార్జ్ జిల్లాకార్యవర్గ సభ్యులువెంకటేశ్వర్లు,హాజరై.మాట్లాడుతూ.. ఈరోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆదేశానుసారం సేవా పక్షంలో భాగంగా స్వేచ్ఛ భారత్ కార్యక్రమం ప్రభుత్వ స్కూలు కళాశాలలో గాని ప్రభుత్వ ఆసుపత్రిలో కానీ ప్రభుత్వ కార్యాల యాలలో కానీ పరిసరా లనుశు భ్రంచేస్తూ ఆరోగ్యానికి ఇబ్బంది లేకుండా మురికి కాలువలను శుభ్రం చేయాలని తద్వారా స్వేచ్ఛ భారత్ లక్ష్యాలను అందించాలని పరిశుభ్రత భారతకు తోడ్పాటు అందించాలని భాజపా పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఈ కార్యక్ర మంలో పాల్గొనడం జరిగింది. భారతదేశాన్ని కాలుష్యం లేనటువంటి స్వేచ్ఛ భారత్గా రూపుమాపడానికి నరేంద్ర మోడీ అహర్నిశనలు కష్టపడుతున్నారని అతని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త ప్రజలందరూ తమ వంతు సహాయంగా స్వేచ్ఛ భారత్ లో పాల్గొనాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జక్కిరెడ్డిపల్లి బూత్ అధ్యక్షుడు రాఘవేంద్ర,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

## లోతట్టుప్రాంతాలలోపర్యటించినఎమ్మెల్యేగాంధీ



శేరిలింగంపల్లి,ప్రతినిది, సెప్టెంబర్ 18 (ప్రజాగొంతుక) : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ ప్రజలకు సూచించారు. బుధవారం కురిసిన భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ గురువారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్, మసీదు బండ ప్రభు పాద లే ఔట్, సుదర్శన్ నగర్ కాలనీలలో, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ పార్క్ కాలనీలో, చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్, %ూజీ=% రోడ్డు, శాంతి నగర్ కాలనీలో, హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ ఫేస్ 1 కాలనీ లలో, పలు శాఖల సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ వారు తెలియజేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వర్షం వల్ల తడిసిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇనుప స్తంభాలను తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంట్లో ఉండే విద్యుత్ పరికరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వయోవృద్ధులు బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డీఈలు శ్రీదేవి, ఆనంద్, ఏఈలు భాస్కర్, రషీద్, ప్రతాప్ నాయకులు గౌతమ్ గౌడ్, దాత్రినాథ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, సాదిక్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్ రాగంనాగేందర్యాదవ్

శేరిలింగంపల్లి,ప్రతినిది, సెప్టెంబర్ 18 (ప్రజాగొంతుక) :



భారీ వర్షాలపై అధికారులను అప్రమత్తం చేసి ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవడంతో శేరిలింగంపల్లి డివిజన్ లో ఎటువంటి ప్రమాదపు సంఘటనలు.. ముంపు జరగలేదని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి జలమయమైన ముంపు ప్రాంతాల్లో అధికారులతో కలిసి పరిశీలించి యుద్ధప్రాతిపదికన చేపట్టవలసిన పనులపై సమీక్షించారు. హైడ్రా, జిహెచ్ఎంసీ, జలమండలి, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బందితో ప్రధాన రహదారులపై నిలిచిన వరదపు నీటిని నాలాలోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు. హుడా ట్రేడ్ సెంటర్ లో పలు అపార్ట్మెంట్ సెల్లార్ లన్ని వరదపు నీటితో మునిగిపోవడంతో తక్షణమే సంబంధిత అధికారులను పిలిపించి నీటిని తొలగించే చర్యలు చేపట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాలుగా రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం వరద నీరు నిలిచిపోతుండగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సహకారంతో సమస్యను పరిష్కరించి నిన్న కురిసిన అతి భారీ వర్షానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నీటి ప్రవాహం లేకుండా వాహనాదారులకు, పాదచెరులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ముంపు ప్రాంతాలకు వరద నీరు ప్రవాహం వల్ల ఎటువంటి హాని జరగకుండా తగు ప్రణాళికలు చేపట్టినట్టు తెలిపారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

# 23 న హాలియాలో వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహాసభ.

రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా .గోవిందు నరేష్ మాదిగ.

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:18



వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు మరియు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈ నెల 23 వ తేదీన హాలియా పట్టణ కేంద్రంలో చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ అన్నారు.హాలియాలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్ కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ హలియా మండల ఇంచార్జ్ పోలేని యాదయ్య మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు.కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు ,మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి గారు బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి , వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు.ఇది ఘోరమైన మోసం అని అన్నారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు.కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు.అందులో భాగంగా తెలంగాణ నలుమూల తిరుగుతూ 23 వ తేదీన హాలియాకు వస్తున్నారని అన్నారు. నాగార్జునసాగర్ నియోజక వర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుండి అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సమన్వయకర్త జానకిరామయ్య చౌదరి నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు మాదిగ విహెచ్పిఎస్ మహిళా అధ్యక్షురాలు చైతన్య రెడ్డిఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి మడుపు శ్రీనివాస్ మాదిగ జిల్లా కార్యదర్శి ఏర్పుల వెంకటయ్య మాదిగ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ నాయకులు గార్లపాటి ప్రసాద్ గడుసు సైదిష్ కుక్కమూడు ముత్యాలు, రాజీవ్ , శ్రీను, బాలకృష్ణ, రాజు, పాపమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు.

(ప్రజా గొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:18:: మద్దూరు న్యూస్::

మండలంలోని జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను గురువారం నాడు కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన తెలంగాణా సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా, విద్యార్థిని విద్యార్థుల ఆటపాటలతో నృత్య ప్రదర్శనలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి.ఐ.ఈ.ఓ కే.శ్రీనివాస్ రెడ్డి, మరియు ఎం.ఈ.ఓ వరదరాజులు మరియు గౌరవ అతిథిగా చేర్యాల పట్టణ సి.ఐ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును మార్చగల మహోన్నత శక్తి చదువులోనే ఉందంటూ అందువల్ల పట్టుదలతో ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అదేవిధంగా చేర్యాల పట్టణ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పొందే దిశగా, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చేలా చదువులో ప్రతిభ కనబరచాలని అన్నారు. మరియు వేడుకల్లో భాగంగా ఎం.ఈ.ఓ వరదరాజులు మాట్లాడుతూ, న్యాయవిద్య పూర్తయిన తర్వాత సమాజానికి సేవ చేసే అవకాశం లభిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు, న్యాయవాదులుగా, న్యాయశాఖ అధికారులుగా, డాక్టర్లుగా, సంబంధిత పలు అధికారులుగా, మీకు మీ తల్లిదండ్రులకు గుర్తింపు లభించే వృత్తుల్లో సైతం రాణించవచ్చని అన్నారు. అనంతరం అతిధులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.పి.ఓ శ్రీనివాస్ మరియు కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





రాయికల్ పట్టణ కేంద్రంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని మండల అధ్యక్షులు సిలివేరి సురేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని భరతమాత విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు డీజే చప్పులతో ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ నాగార్జున కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిలివేరి సురేష్ మాట్లాడుతూ..... ప్రకృతిలో లభించే వెదురుతో చాటలు, గంపలు,విసనకర్రలు, చిబ్బులు గృహోపకరమైన వస్తువులను అందంగా తయారు చేసి ఊరూరా తిరుగుతూ అమ్ముకొని జీవనం సాగిస్తున్నామని అన్నారు.ఇతర రాష్ట్రాలలో మేదరులు(మహేంద్రులు) ఎస్సీ,ఎస్టీ జాబితాలో కొనసాగితే తెలంగాణ రాష్ట్రంలో బీసీ-ఏ జాబితాలో కొనసాగుతున్నామని దీనివల్ల ఉద్యోగ,ఉపాధి అవకాశాల్లో చాలా నష్టపోతున్నామని, ఎస్టీ జాబితాలో చేర్చి మహేంద్రుల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మండల పరిధిలో ప్రభుత్వ అసైన్డ్ భూములలో వెదురు మొక్కలను పెంచి దాని ఫలాలను మహేంద్ర కులస్తులకు అందించాలని కోరారు. మండల కేంద్రంలో మహేంద్ర కమ్యూనిటీ భవనం నిర్మాణానికి 20 గుంటల ప్రభుత్వ భూమి మంజూరు చేయాలని, మేదర ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మహేంద్ర కులస్తులకు శిక్షణ ఇప్పించి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు. వ్యాపార విస్తరణ కోసం ప్రభుత్వం సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు అందజేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన మహేంద్ర కులస్తులకు మేదర పింఛన్ మంజూరు చేయాలన్నారు. గడ్డి జాతికి చెందిన వెదురును ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మహేంద్ర మేదర సంఘం జిల్లా అధ్యక్షులు ఇందూరి గంగాధర్,రాయికల్ మండల అధ్యక్షులు సిలివేరి సురేష్,పట్టణ సంఘం అధ్యక్షులు ఊరేడి లక్ష్మీనర్సయ్య,రాజేశం, చంద నర్సయ్య,ఆశాలు, మల్లయ్య,ప్రతాప్, కనికరం స్వామి,సాయిలు,రాజేశం, శేగంటి శేఖర్,గోపి,రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## డా.రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలుతెలిపినఎమ్మెల్యేగాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 18 (ప్రజాగొంతుక) :

చేవెళ్ల మాజీ ఎంపీ డా.గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ గురువారం రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో రంజిత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి డా.రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మోదీ స్ఫూర్తి తో దేశ అభివృద్ధి లో, అభ్యున్నతిలో యువత భాగస్వామ్యం కావాలి....తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 18 (ప్రజాగొంతుక) :




తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం పిలుపుమేరకు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి రెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్, సేవా పక్షం కన్వీనర్స్, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా యువమోర్చా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ సేవాపక్షంలో భాగంగా పెద్దఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నియోజకవర్గ నాయకులను అభినందించారు, మోదీ గొప్ప నాయకులు మాత్రమే కాదు దేశ ప్రజలందరికీ ఒక మార్గదర్శి అని, దేశ ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలు, తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు, ఈ సందర్భంగా రక్తదానం చేస్తున్న యువతను అభినందిస్తూ, యువత అన్ని రంగాల్లోనూ రాణించాలని, దేశానికి యువత వెన్నెముక లాంటి వారిని, మోదీ స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో, అభ్యున్నతిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా మంచి విషయం అని అన్నారు. రక్తదానం వల్ల మనం ఒక ప్రాణం కాపాడిన వాళ్ళమవుతాం అని అన్నారు. ఒక్క మనిషి మాత్రమే చేయగలిగిన సాయం రాక్తదానం అని, సంవత్సరంలో రెండు సార్లు రాక్తదానం చేయడం వలన ఆరోగ్యానికి చాలా మంచిదని తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా మంచి విషయమని, మోదీ దేశం కోసం, దేశ ప్రజల అభ్యున్నతి నిరంతరం కృషి చేస్తున్న గొప్ప యోధుడని, దేశ అభివృద్ధి కోసం, ప్రజల కోసం జీఎస్టీ, మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్, ఆయుష్మాన్ భారత్, ఆర్టికల్ 370 రద్దు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, ఈ శ్రమ్, కిసాన్ సమ్మాన్ నిధి, ఇలా ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని, కరోనా వంటి కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదుల ఆటకట్టిస్తూ ఆడబిడ్డలకు అండగా నిలిచారని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థిక భారంతో సతమతమవుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు జీఎస్టీ తగ్గింపు చేసి ఎంతో మేలు చేసారన్నారు. ఈరోజు మనం ఇచ్చే రక్తదానం వలన కొన్ని ప్రాణాలు కాపాడితే అదే ఆయనకు మనం ఇచ్చే ఒక చిన్న గిఫ్ట్ అని అన్నారు. రక్తదానం %-% మహాదానం - ప్రాణదానమని, మనం చేయగలిగే గొప్ప దానం రక్తదానం మాత్రమేనని, ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదాన చేయాలని కోరారు. గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం మన హార్ట్ ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు చాలా మంచిదని, ఒక యూనిట్ రక్తంతో మూడు ప్రాణాలు కాపాడొచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పక్షం కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, రవీందర్ రావు, నరేష్, రాఘవేంద్రరావు, వసంత్ యాదవ్, స్రవంతి అనిల్ గౌడ్, కృష్ణంరాజు, దుర్గాప్రసాద్, మాణిక్ రావు, పట్టాభిరామ్ మొదలగు వారు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ పల్లె మోహన్ రెడ్డి

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 18 ప్రజా గొంతుక న్యూస్

పెగడపెల్లి: మండలంలోని నంచర్ల గ్రామంలో 1300 సంవత్సరాల క్రితం నిర్మించబడిన అతి ప్రాచీనమైన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షతన స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని జాతీయ పార్టీ ఆదేశానుసారం 15 రోజుల పాటు సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ ప్రపంచ నాయకుడు యుగ పురుషుడు గౌరవ మాన్యశ్రీ దామోదర్ దాస్ నరేంద్ర మోడీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భారతదేశాన్ని సుభిక్షంగా పాలించి భారత ప్రజలకు రక్షకునిగా సేవకుడిగా సేవలు అందించే విధంగా ఆ శ్రీరామచంద్రుడు సహకరించాలని సీతా సమేత శ్రీరామచంద్రుని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు.ఈకార్యక్రమమంలో ప్రోగ్రామ్ ఇంచార్జ్ కట్ట మహేష్ మండల కన్వీనర్ జక్కుల హరీష్ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింది అనసూయ మండల ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షుడు సాయిల్ల తిరుపతి కార్యదర్శి కదారి జనార్దన్ అంకం అనిల్ యువమోర్చ నాయకులు చేపూరి సురేశ్ నిఖిల్ గౌడ్ పలుమారు అంజన్న

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అదనపు కలెక్టర్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల




జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గా ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు నిర్వహిస్తున్న రాజా గౌడ్ ను గురువారం జగిత్యాల కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్ లో కోరుట్ల పట్టణంలోని సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ అదరం కలెక్టర్ మరెన్నో ఉన్నంత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆయన వెంట సీనియర్ పాత్రికేయులు సిరిసిల్ల శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు బద్ది మురళీధర్, యూత్ కాంగ్రెస్ కోరుట్ల మండల అధ్యక్షుడు ఇంద్రాల హరీష్ లు ఉన్నారు.

# దేవాలయ అభివృద్ధికి కృషి

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఏకశిలా పర్వతంగా పిలవబడిన పాంబండ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి పరచడంలో కీలక పాత్ర పోషిస్తానని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాంబండ దేవాలయ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని అన్నారు.పాము బండ ప్రాంగణాన్ని మొత్తం పరిశీలించడానికి దేవాదాయ కర్మదాయ శాఖ అధికారి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారిని తీసుకొని వచ్చి పాము బండ క్షేత్రాన్ని పరిశీలించి మరింత అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు,మార్కెట్ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు,పాంబండ దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్దన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా సెల్ ఫోన్ వాడకాన్ని

# తగ్గించాలి అడ్లూరి కాంత కుమారి

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 18 ప్రజా గొంతుక న్యూస్



ధర్మపురి పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల యందు లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి అడ్లూరి కాంతా కుమారి హాజరైప్రసంగించడం జరిగింది. లైఫ్ అండ్ విజన్ అనే శీర్షిక ఆధారంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంతా కుమారి విద్యార్థినిలు కచ్చితంగా ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికోసం కృషి చేయాలని ఓటమి చెందిన దిగులు పడకుండా లక్ష్యాన్ని చేరేవరకు పోరాడాలని, తాను ఏ విధంగా కష్టపడి జీవితంలో ఒక ప్రొఫెసర్ స్థాయికి ఎదిగాను అనే విషయాన్ని కూడా విద్యార్థినులతో పంచుకోవడం జరిగింది. ముఖ్యంగా మహిళలు సోషల్ మీడియా పట్ల చాలా జాగ్రత్త వహించాలని, సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించాలని తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని, జీవితంలో ఎదురయ్య ఎన్నో సమస్యలను ధైర్యంతో ఎదుర్కోవాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకురాలు కే లక్ష్మి, లీడ్ ఇండియా శిక్షణ సమన్వయకర్త, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపునులు తాడూరి శ్రీనివాస్ ఆచార్య టీచర్లు మంగ, సువర్ణ, కవిత, సహజ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండలం కొలనూర్ గ్రామంలోని ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం నుండి ప్రీ-ప్రైమరీ విద్యా కార్యక్రమం ప్రారంభమవుతున్న సందర్భంగా, ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టులు కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయబడనున్నాయి.ఇన్స్ట్రక్టర్ పోస్టుకు కనీస అర్హత ఇంటర్మీడియట్, ఆయా పోస్టుకు కనీస అర్హత 7వ తరగతి గా నిర్ణయించబడింది. ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థులు 21-09-2025లోపు దరఖాస్తులు సమర్పించవలసిందిగా పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వి. పద్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# చలో ఎస్ పి డి జయప్రదం చేయండియూనియన్

## జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల రమేష్

ప్రజా గొంతుక సెప్టెంబర్ 18 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




అన్నపురెడ్డిపల్లి లోని కేబిజీవీ హాస్టల్ లో కే జీ బీ వీ నాన్ టీచింగ్,వర్కర్లకు వేతనాల పెంపు,ఖాళీ పోస్టుల భర్తీ, పని భారం తగ్గింపుకై ఈనెల 22 న ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్,వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ ఆధ్వర్యంలో ఛలో ఎస్పీడీ ఆఫీస్ కార్యక్రమం కరపత్రాలను కేజీబీవీ వద్ద ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల కేబిజీవీ నాన్ టీచింగ్ %ఒ%వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల.రమేష్,టి యూ సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్ లు మాట్లాడుతూ.రాష్ట్రంలో కేజీబీవీ నాన్ టీచింగ్,వర్కర్లకు కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదన్నారు.పని భారం విపరీతంగా పెరిగిందన్నారు.రిటైర్ అయిన కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపులు లేవన్నారు.విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే,సిబ్బంది సంఖ్య తగ్గుతుంధని ఆవేదన వ్యక్తం చేశారు.కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన,కొత్తగా మంజూరైన కేజీబీవీలకు తగిన సిబ్బందిని నియమించలేదన్నారు.డ్యూటీ చార్ట్,వీక్లీ ఆఫ్ సక్రమంగా అమలు కావడం లేదన్నారు.ఒకవైపు ధరలు పెరుగుతుంటే,వేతనాలు పెరగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.పని భారం విపరీతంగా పెరిగి కేజీబీవీ వర్కర్లు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు.ఇప్పటికైనా నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాలు 26వేలకు పెంచాలని,పని భారం తగ్గించాలని ఖాళీ పోస్టులను,భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.నాన్ టీచింగ్,వర్కర్లకు నైట్ డ్యూటీ లను రద్దు చేయాలని,హెల్త్ ఇన్సూరెన్స్ ని అమలు చేయాలని,రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాడ్యుటీని చెల్లించాలన్నారు.అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఇప్పటికీ నిలబెట్టుకోలేదన్నారు.వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరం కోసం ఈనెల 22న హైదరాబాదులోని స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్పీడీ ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.జిల్లాలోని అన్ని కేజీబీవీల నాన్ టీచింగ్ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో,కేజీబీవీ నాయకులు మరియు సిబ్బంది,శ్రావణి,జ్యోతి,ఝాన్సీ,కవిత,శ్రీకత,సుజాత,శ్రీదేవి,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# నాచారం ఎస్ హెచ్ ఓ గా కే. ధనుంజయ నియామకం

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి




నాచారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నియమితులైన కె. ధనుంజయ బాధ్యతలు తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ధనుంజయ మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాలు శాంతి భద్రతలకు సంబంధించి ఎవరికీ భయపడకుండా వచ్చి కలవచ్చని ప్రజలకు హితవు చేశారు

# ఎస్ ఎస్ మెహంది డిజైన్ వర్క్స్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:18




నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఎస్ ఎస్ మెహంది డిజైన్ వర్క్స్ వేయబడును,అన్ని రకాల మెహంది డిజైన్స్ వేయబడునుపెళ్లిలకు, ఫంక్షన్లకు ఆర్డర్లపై ఇంటి వద్దకు వచ్చి వేయబడును. మహమ్మద్ ఫర్హా సెల్ 6305282863,7013668695,మాఅడ్రస్: బంగారుగడ్డ, మిర్యాలగూడ నల్గొండ జిల్లా ధన్యవాదములు

# సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహమే

సామాజిక అధ్యయన వేదిక వేదిక కో కన్వీనర్ రేపాక లింగయ్య ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో వేదిక కో కన్వీనర్ రేపాక లింగయ్య అధ్యక్షతన సాయి గౌతమి జూనియర్ కళాశాలలో సెప్టెంబర్ 17 విలీనమా? విమోచనమా? విద్రోహమా? అనే అంశం మీద రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ మెజారిటీ ప్రజలకు ముమ్మాటికీ విద్రోహమే అని చెప్పాలి అన్నారు.విద్రోహం జరిగిన రోజుకు అంత ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం కూడా లేదు అన్నారు.విలీనం, విమోచనం అనే పదాలు సాంకేతికంగా బాగానే ఉన్నా వాటికి విషయనిష్ఠత లేదు అన్నారు.అసలు సెప్టెంబర్ 17 కు ఏ సంబంధం లేని ఫాసిస్ట్ శక్తులు ఇవ్వాళ విమోచనం అని రంకెలు వేయడం వెనుక కుట్రను ప్రజలు అర్థం చేసుకోవాలి అన్నారు.నిజాం ముస్లిం అని హిందువులు తిరుగుబాటు చేశారు అని తప్పుడు ప్రచారం చేసి ప్రజల మధ్య మతం పేరిట విభజన తెచ్చి లబ్ది పొందాలని చూస్తున్న వారి పప్పులు ఇక్కడ ఉడకవు అన్నారు. హిందూ ముస్లిం పోరాటమే అయితే నిజాం కు వ్యతిరేకంగా షోయబ్ ఉల్లాఖాన్, షేక్ బందగీ, ముగ్దమ్ మోహియుద్దీన్ ఎందుకు పోరాటం చేశారు అన్నారు. నిజాం కు వ్యతిరేకం గా కమ్యూనిస్టులు పోరాటమే చేయలేదు అనేవారికి ప్రతి తెలంగాణ పల్లె సమాధానం ఇవ్వగలుగుతుంది. రజాకారులకు దొరల గడీలు రక్షణ కల్పిస్తే, కమ్యూనిస్టులు రజాకారులను గడీల నుండి తరిమి కొట్టినట్టు ప్రతి తెలంగాణ తాత ఇవ్వాళ సాక్ష్యం ఇస్తాడు అన్నారు. నిజాం పాలనను నియంతృత్వ పాలన అని ప్రజలు తిరుగుబాటు చేశారు. ఆ తిరుగుబాటుకు కమ్యూనిస్టు పార్టీ సాయుధంగా నాయకత్వం వహించింది. గ్రామాలకు గ్రామాలు నిజాం పాలన నుండి, నిజాం కు తాబేదారులుగా ఉన్న దొరలు, దేశముఖ్ ల ఆగడాలా నుండి విముక్తం పొందుతున్న దశ అది అన్నారు. నిజాం కూడా కమ్యూనిస్టులను ఎదుర్కోలేని దశ వచ్చింది.సాయుధ పోరాటమే ఇంకా కొంత కాలం కొనసాగి ఉంటే కమ్యూనిస్ట్ సోషలిస్ట్ రాజ్యం హైదరాబాద్ సంస్థానం లో ఏర్పడేది. అది దేశం మొత్తం విస్తరించేది. చైనా, రష్యా ల మాదిరిగా ఇండియా లో కూడా కమ్యూనిస్ట్ రాజ్యం ఏర్పాటు కాబోతుందా అని కలవర పడిన దొరలు దేశముఖ్ లు నెహ్రూ, పటేల్ ల శరణు జొచ్చి నిజాం మీద తిరుగుబాటు పేరుతో కమ్యూనిస్ట్ ల మీద పటేల్ సైన్యం యుద్ధం చేసింది అన్నారు.నిజంగా నిజాం యుద్ధం చేస్తే ఐదు రోజులలో యుద్ధం ముగిసేదా అన్నారు. సాయుధ పోరాటం విరమణతో భూమి సమస్య కు ఇప్పటివరకు పరిష్కారం దొరకలేదు అన్నారు. భూపరిమితి చట్టం కాగితాలకే పరిమితం అయింది. లక్షల ఎకరాలు ఇంకా దొరల పేరు మీదనే ఉన్నాయి. పేదల మీద అణచివేత ఇంకా కొనసాగుతుండగా విమోచన అనే మాటకు అర్థం లేదు అన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో రమణాచారి, కరీం, వెంకట్ యాదవ్, ఆవుల నాగరాజు,యోగానంద్, ఉమర్, చర్లపల్లి వెంకటయ్య, చామకూరి నర్సయ్య, బుద్ధా సత్యనారాయణ, బి క్రాంతికుమార్, దామల్ల వెంకన్న, నాయకపు పరమేష్, మెంటబోయిన సైదులు, జానయ్య, కిరణ్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం19 సెప్టెంబర్2025

# దేవలమ్మ చెరువుకు జల కళ

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**




చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ పరిధిలోని దేవలమ్మ చెరువు లోకి గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నీరు వచ్చి చేరుతుంది.గత మూడు సంవత్సరాలుగా వర్షాలు లేక చెరువు పూర్తిగా ఎండిపోవడం జరిగింది.దేవలమ్మ నాగవరం చెరువు వర్షాదారం మీద ఆధార పడ్డటువంటి చెరువు వర్షాలు సమృద్ధిగా పడితేనే వర్షపు నీరు వస్తేనే ఈ చెరువు నిండేఅటువంటి పరిస్థితి ఉన్నది.గత మూడు సంవత్సరాలుగా వర్షాలు లేక త్రాగడానికి నీటికి కటకట ఏర్పడింది.నీటి ఎద్దడి కారణంగా రైతులు ప్రజలు అనేక రకాలుగా ఇబ్బంది పడ్డారు.ఈసారి కూడా వర్షాలు పడతాయా లేవా అని అనుమానంతో జనాలు కొంత నిరాశతో ఉన్నటువంటి పరిస్థితి. కానీ నాలుగైదు రోజులుగా వర్షాలు పడడం వల్ల వర్షపు నీరు చెరువులోకి రావడం వల్ల చెరువు నీటిమట్టం సగానికి చేరుకున్నది. చెరువులోకి నీరు రావడానికి ఆధారం పెద్దవాగు, చిన్న వాగు,కల్లెడాగు ఈ వాగులన్నీ ప్రవహించి చెరువులోకి రావడం వల్ల చెరువు సగానికి నిండింది. ఇంకా వాగుల ద్వారా నీరు రావడం జరుగుతున్నది.ఇంకా కొన్ని వర్షాలు పడ్డట్లు అయితే చెరువు నిండి అలుగు పోసి అవకాశం ఉన్నది.చెరువులోకి నీరు రావడం వల్ల రైతులు కార్మికులు కర్షకులు ప్రజలు సంతోషాన్ని వెలిబుచ్చారు. చెరువుకు నాలుగు దిక్కుల తూర్పు దిశ దేవలమ్మ తల్లి దక్షిణమున శ్రీ ఆదిమహావిష్ణు స్వామి ఉత్తరమున పెద్దమ్మ తల్లి పడమర వైపున బట్టుగూడెం మైసమ్మ తల్లి దీవెనలతో చెరువు నిండుతుందని గ్రామస్తులు చాలా సంతోషపడుతున్నారు. గ్రామానికి చెరువుకు చుట్టుముట్టు అమ్మవార్లు మరియు శ్రీ ఆది మహా విష్ణు స్వామి అనుగ్రహంతో చెరువు పూర్తిగా నిండి అలుగు పోస్తుందని ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేశారు. మొక్కిన మొక్కులు తీర్చే దేవుండ్లు శ్రీ ఆదిమహా విష్ణు స్వామి,దేవలమ్మ తల్లి ,పెద్దమ్మ తల్లి,బట్టుగూడెం మైసమ్మ తల్లి. గ్రామ ప్రజలు వర్షాలు పడాలని మొక్కిన మొక్కులకు అనుగ్రహించి చెరువు నిండుతున్న సందర్భంగా చెరువు చుట్టుముట్టు ప్రాంతంలో ఉన్నటువంటి దేవుళ్లను దర్శనం చేసుకొని చెరువును చూడడానికి జనాలు తండోపతండాలుగా రావడం జరుగుతుంది.

## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిరియాల రాఘవరావు,ప్రీతమ్ లు

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 18 (ప్రజాగొంతుక) :



చేవెళ్ల మాజీ ఎంపీ డా.గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మిరియాల రాఘవరావు, మిర్యాల ప్రీతం ఆయన నివాసంలో రంజిత్ రెడ్డిని కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రంజిత్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రజా సేవను తన జీవిత లక్ష్యంగా మలిచుకున్నారన్నారు. ఆయన అందించిన అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు ప్రజల్లో విశేష గుర్తింపు పొందాయని తెలిపారు.

## అగ్గిమల్ల గ్రామంలో సి యం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 18 ప్రజా గొంతుక న్యూస్



గొల్లపెల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనటువంటి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకణాల,లక్ష్మణ్, సట్ట ఎల్లయ్య, తుళ్ళ ర్లఅజయ్, సంకరి రాజేశం, తడవేణి నరసయ్య, దడిగొప్పుల అశోక్, మారం రాకేష్ మారం, శేఖర్ కొక్కు హరీష్ తు ళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు :: మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న బిజెపి నాయకులు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:18:: మద్దూరు న్యూస్




మద్దూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవ వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు, పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ముందుగా కేక్ కట్ చేసి, అనంతరం బిజెపి పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్ ఆధ్వర్యంలో, జనగామ నియోజక వర్గ కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 20 మంది, మద్దూరు మండల "భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు", ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న మద్దూరు మండల నాయకుడు మేక సుధర్మ మాట్లాడుతూ, మోడీ పాలనపై దేశ ప్రజలతోపాటు ప్రపంచ దేశాలు కూడా ప్రశంసలు కురిపిస్తున్నాయన్నారు, వరుసగా మూడవసారి ప్రధానిగా కొనసాగుతూ భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు అహర్నిశలు, భారత ప్రజల కోసం కృషి చేస్తున్నారని, దేశాన్ని విశ్వ గురువుగా నిలబెట్టిన నిజమైన కారణజన్ముడు మోడీ అని అన్నారు. అదేవిధంగా మోడీ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన బిజెపి కార్యకర్తలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు, రక్తదానం ద్వారా మనం సమాజానికి సేవ చేస్తాం అనే మంచి భావన అనేది గర్వకారణం, ఈరోజు మా జీవితంలో మరపురాని మరువలేని రోజు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పైస బాలకృష్ణ, బొల్లు రాజు, రామకృష్ణారెడ్డి, మేక సుధర్మ, నారదాసు సందీప్, బియ్య రమేష్, బోడపట్ల వినయ్, అల్ల శ్రీకాంత్, కుక్కల కనకయ్య, రమేష్, కొడిదల రాజు మరియు బిజెపి మండల పార్టీ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ డా.రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాలింగ్ గౌతమ్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 18 (ప్రజాగొంతుక)



చేవెళ్ల మాజీ ఎంపీ డా.గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా హఫీజ్ పెట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ గురువారం రంజిత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్ గౌడ్, సయ్యద్ సాదిక్, రాము, డోనాల్డ్, మల్లేష్ గౌడ్, సంజయ్ గౌడ్ పాల్గొన్నారు.



## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక బతుకమ్మ పండుగ..

ప్రజాగొంతుక//నర్సాపూర్ సెప్టెంబర్18//ప్రపంచంలో ఎక్కడైనా పూలతో పూజ చేయడం ఆనవాయితీ ఐతే,మన తెలంగాణలో పూలను పూజించే సంప్రదాయం ,బతుకమ్మ పండుగ అంటేనే మహిళలకు ప్రతిక అన్నారు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి.బతుకమ్మ సంబరాలలో బాగంగా హైదరాబాద్ లో గురువారమెర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు.బతుకమ్మ పండుగ అంటే తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక అని ఆమె తెలిపారు.బతుకమ్మ పండుగ కుల మత వర్గాలు అనే బేదం లేకుండా పది రోజుల పాటు జారుకునే పండుగ అన్నారు.పూలను పూజించి ప్రకృతిని ఆరాధించి పసుపు ముద్దను చేసి నిండు మనసుతో గౌరమ్మను కొలిచే నిండైన వేడుక మన బతుకమ్మ పండుగ అని ఆమె తెలిపారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా బతుకమ్మను ఎత్తుకొని ఆటపాటలతో ఉద్యమస్పూర్తిని చాటారనీ ఆమె సూచించారు.తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్ బతుకమ్మ పండుగ ను రాష్ట్ర పండుగగా గుర్తించారని గుర్తు చేశారు.

## గుండెటి ఐలయ్య ఆధ్వర్యంలో చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా గురువారం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చీమ శ్రీనివాస్ అన్నగారు ఓదెల మల్లన్న ఆశీస్సులతో నూరేళ్లు ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ , రాష్ట్రంలోని ఉద్యమకారులను ఏకం చేస్తూ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ,ఆ భగవంతుని దీవెనతో వారి ఆధ్వర్యంలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పడి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య ,గాజుల శివశంకర్ , కందుల అశోక్ పటేల్ ,గుండేటి అశోక్ ,మామిడిసెట్టి శంకరయ్య ,మాటూరి ఎల్లయ్య ,అసరి కొమురయ్య , గాజుల శ్రీచరణ్ ,గంధం రవి , ఈదా కిషోర్ ,పల్లపు మల్లేష్,కర్రె ప్రభాకర్ రెడ్డి , వేల్పుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆపదబాంధవుడు పోతుల రాములయాదవ్....

### మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలోగత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల రాములు యాదవ్ మరో రెండు నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచారు.

ఇటీవల మృతి చెందిన డోల కొండ ఐలమ్మ, గద్ద బుచ్చి రాజమ్మ మృతుల కుటుంబాలను పరామర్శించి, మనోధైర్యాన్ని నింపి నేనున్నానని ధైర్యాన్ని, ఇచ్చి ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలోవీరి వెంట బుడిగ రామచంద్రం, రేణిగుంట సత్యనారాయణ, మామిడి ఐలయ్య, కోక్కల కొండ సిద్దయ్య,అవధూత చంద్రయ్య, నర్సింగ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

